
# కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
మంగళవారం 27, మే 2025 16 పేజీలు


ఈ నెల 21న నారాయణపూర్ జిల్లా మాడ్ ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో సహా 26 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో హతమైన సంఘటన తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌పై ఇప్పటికే భిన్న కథనాలు వినిపించాయి. కాగా ... ఎన్‌కౌంటర్ జరిగిన ఐదు రోజుల తరువాత మావోయిస్టులు పత్రికలకు సంచలన లేఖ విడుదల చేశారు.

హుజూరాబాద్, (జమ్మికుంట ఆర్సీ), ప్రభాతవార్త

## పథకం ప్రకారమే ఆపరేషన్

### ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే ఎన్‌కౌంటర్




- మా నాయకుడిని కాపాడుకోవడంలో మేము విఫలం అయ్యాం
- 20వేల మంది బలగాలు చుట్టుముట్టాయి .. 10 గంటల్లో ఐదు సార్లు ఎదురుకాల్పులు
- మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్
- అగ్రనేత కేశవరావును పట్టుకుని కాల్చి చంపారు

2వ పేజీలో...

## సిరిసిల్లలో ప్రోటోకాల్ లొల్లి...

- బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట
- కెటిఆర్ క్యాంపు కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్తత...
- పోలీసుల లాఠీచార్జ్ పలువురికి గాయాలు

2 లో..



సిరిసిల్ల బ్యూరో, మే 25, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో ప్రోటోకాల్ వ్యవహారం చిలికి చిలికి పెద్దదైంది. ఇటీవల పలుసార్లు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఈ ప్రోటోకాల్ రగడపై మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి పోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేయడం...బిఆర్ఎస్ నాయకులు అడ్డుకునే క్రమంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

## ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి : ఐటి మంత్రి శ్రీధర్ బాబు

2లో...






అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు
జగిత్యాల మండల ప్రజలు
జగిత్యాల జిల్లా

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక శుభాకాంక్షలు

గౌ॥ శ్రీ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు గారు
మాజీ మున్సిపల్ చైర్మన్ జమ్మికుంట, కరీంనగర్ జిల్లా
జమ్మికుంట వ్యాపార, వాణిజ్య వర్గాలు

# పథకం ప్రకారమే సెర్చ్ ఆపరేషన్

**హుజూరాబాద్, (జమ్మికుంట ఆర్సీ), ప్రభాతవార్త :**

ఈ నెల 21న నారాయణపూర్ జిల్లా మాడ్ ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో సహా 26 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో హతమైన సంఘటన తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌పై ఇప్పటికే భిన్న కథనాలు వినిపించాయి. కాగా ... ఎన్‌కౌంటర్ జరిగిన ఐదు రోజుల తరువాత మావోయిస్టులు పత్రికలకు సంచలన లేఖ విడుదల చేశారు. మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట విడుదల అయిన లేఖలో పలు విధాలుగా పేర్కొన్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావును సజీవంగా పట్టుకుని కాల్చి చంపారని, మా నాయకుడిని కాపాడుకోవడంలో మేము విఫలమయ్యామని ఆరు నెలలుగా మాడ్ ప్రాంతంలో కేశవరావు ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం ఉందన్నారు. కేశవరావు టీంలో ఉన్న ఆరుగురు ఇటీవల లొంగిపోయారని, లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే ఈ ఎన్‌కౌంటర్ జరిగిందన్నారు. యూనిఫైడ్ కమాండ్ సభ్యులు రిక్కితో సహా పలువురు ద్రోహం చేయడంతోనే మా అగ్రనాయకుడిని పోగొట్టుకున్నామని అన్నారు. ఎన్‌కౌంటర్‌కు ఒక రోజు ముందు నుంచి 20వేల మంది బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని, 60 గంటల పాటు మమ్మల్ని నిర్బంధించి 10 గంటల్లో 5 ఎన్‌కౌంటర్‌లు జరిగినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. కేశవరావును కాపాడుకునేందుకు 35 మంది పార్టీ సభ్యులు ప్రాణాలు అడ్డుపెట్టగా ఏడుగురు సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. నేను ఇప్పటికే కాల్పుల విరమణ ప్రకటించి నేటికి ఎలాంటి కాల్పులు జరపలేదని, పాక్‌తో కాల్పుల విరమణ జరిపిన కేంద్ర ప్రభుత్వం మాతో శాంతి చర్చలు జరిపేందుకు ఎందుకు సిద్ధంగా లేదని ప్రశ్నించారు. కేశవరావును సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు బలగాలు ప్రయత్నించినా మమ్మల్ని వదిలేందుకు విడిచి వెళ్ళేందుకు ఒప్పుకోలేదన్నారు. నాయకుడు అనే వాడు ముందుండి నడిపించాలని మాతో అని అనంతరం జరిగిన కాల్పుల్లో పోరాడి నేలకొరిగారని తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందిన వారిలో సీసీ స్టాఫ్ రాష్ట్ర కమిటీ స్థాయి కామ్రేడ్ నాగేశ్వరరావు అలియాస్ మధు, అలియాస్ జంగు నవీన్, సీసీ సిబ్బంది సంగీత, భూమిక, వివేక్, సీపీ వైపీసీ కార్యదర్శి కామ్రేడ్ చందన్ అలియాస్ మహేష్, సంజంతి, గుడ్డు రమే, కమల్, లాలస్బో, ఎల్.రాజేష్, రవి, సునీల్, సరిత, రేష్మా, రాజు, జమున, గీత, అంగి, సంకీ, భద్రు, నీలేష్, సంజు, అను సహచరులందరికి మా దండకారుణ్యం స్పెషల్ కమిటీ తరుపున ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన అమరవీరుల జ్ఞాపకార్థం షాకీద్ మృతి సభను నిర్వహించాలని, మరియు వారి అత్యున్నత ఉద్దేశ్యాలను నెరవేర్చాలని ధృఢ సంకల్పంతో పోరాట మార్గంలో ముందుకు సాగాలని, దేశంలోని పౌరులకు, పార్టీకు, పీఎల్‌జీప శ్రేణులకు, ప్రపంచ శ్రామిక ప్రజలకు, విప్లవ కారులకు, విప్లవ సంస్థలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కుట్రలో భాగంగా జిరగిన ఈ క్రూరమైన ఊతకోచను తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న ఈ మారణహోమం వెనుక ప్రభుత్వం నిజమైన ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలని దండకారణ్యంలో ఉన్న వనరులను కార్పొరేట్ సంస్థలను దోచి పెట్టేందుకే ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమే ఈ ఆపరేషన్ కగార్ అన్నారు. పర్యావరణాన్ని వనరులను కాపాడడానికి ప్రాణత్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్న నిజమైన దేశభక్తులకు అభినందనలు అని తెలిపారు. దేశాన్ని పాలించే వ్యక్తులు పెద్ద పెద్ద కార్పొరేట్‌లు ప్రజాస్వామ్యవాదులకు మధ్య ఉన్న సంబంధాలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని వారికి అవసరం అయినప్పుడెల్లా ఈ ప్రజల కోసం అలాంటి ప్రణాళికలు సిద్ధం చేస్తుంటారని విమర్శించారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌పై భిన్న వాదనలు వినపడిన నేపథ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట లేఖ విడుదల కావడంతో ఎన్‌కౌంటర్‌పై ఘటనపై సందిగ్ధత వీడింది.

# మావోయిస్టులు.. భారత పౌరులు కాదా..? బేషరతుగా శాంతి చర్చలు జరపాలి..

**టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్**
**అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్..**



భారత గడ్డపై పుట్టిన ప్రతి పౌరుడు భరతమాత పుత్రుడేనని, కొన్ని వ్యత్యాసాల వల్ల సమాజంలో జరుగుతున్న అనిచివేతల వల్ల పాలకప్రభుత్వాలు శాంతిభద్రతల సమస్యల కింద పరిగణించి, అక్కడ చర్యలు చేపట్టడంతో సమస్యలు మరింత జటిలమవుతున్నాయని, ఆ సమస్యలను సామాజిక సమస్యలుగా తీసుకుని, పరిష్కారానికి కృషి చేయాలని లేని పక్షంలో అక్కడక్కడ తిరుగుబాటు విప్లవోద్యమాలు పుట్టుకోసాయి. వచ్చిన ప్రతి సమస్యకు సృష్టిలో పరిష్కారం ఎల్లప్పుడు ఉంటుంది. భారతగడ్డపై పుట్టి పెరిగిన విప్లవ పార్టీ మావోయిస్టులు భారత పౌరులే కదా..? అలాంటప్పుడు ఇంటి సమస్యను శాంతి చర్చల ద్వారా బేషరతుగా పరిష్కరించుకోవాలని మావోయిస్టులు పలుమార్లు ముందుకు వచ్చి కాల్పుల విరమణకు సిద్ధపడినప్పటికి కేంద్ర ప్రభుత్వం నుండి ఇంత వరకు ఎలాంటి స్పందన లేకపోవడం అనిచివేతకు నిదర్శనం కాదా..? అంటూ తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. ఇటీవల దేశంలో పహల్గామ్ సంఘటన తర్వాత పక్కన ఉన్న పాకిస్తాన్ దేశంతో ఇతర దేశాల జోక్యంతో శాంతి చర్చలకు చేయుతనిచ్చిన భారత సర్కారు మన దేశంలో ఈశాన్య రాష్ట్రాలలో అక్కడి ప్రాంత విప్లవ సంస్థలతో ఇప్పటికి పలుమార్లు చర్చలు జరిపిన ప్రభుత్వం మావోయిస్టు పార్టీ నక్సల్స్‌తో ఎందుకు చర్చలు జరపలేకపోతున్నారని రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పౌరహక్కుల సంఘాలు, ప్రజాసంఘాల మధ్యవర్తిత్వం ద్వారా హింసకు తావులేకుండా, రక్తపాతం చిందకుండా శాంతి చర్చలు జరపాలని తిప్పారపు సంపత్ డిమాండ్ చేసారు. సోమవారం ఆయన హుజురాబాద్‌లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం మావోయిస్టు ఆగ్రనేత నంబాల కేశవరావు మృతి మావోయిస్టు పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. దేశంలో మావోయిస్టు పార్టీ ప్రభల్యం రేపు రానున్న రోజుల్లో పూర్తిగా తగ్గిపోతుందా..? పార్టీ మనుగడ ప్రశార్ధకం అవుతుందన్న ప్రభాతవార్త ప్రశ్నలకు సంపత్ సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. 40–50 సంవత్సరాల పాటు అప్పటి పీపుల్స్ వార్, ఇప్పటి మావోయిస్టు పార్టీలో 17మందిలో ఒకరైన నంబాల కేశవరావు లేనిలోటు పార్టీకి ప్రతినిత్యం వేదనగానే ఉంటుందని, కేశవరావుతోనే పార్టీ కనుమరుగైపోతున్నది అనడం తప్పు అన్నారు. అనాడు గణపతి తర్వాత కేంద్ర కమిటీ కార్యదర్శిగా నంబాల కేశవరావు బాధ్యతలు చేపట్టారు. ఇవాళ ఆయన స్థానంలో మరో అపార అనుభవం ఉన్న ఆయన తోటి సమకాలికుల్లో మరో నేతను ఆ పార్టీ అధిష్టానం ఎన్నుకుంటుంది. అంతే తప్ప వ్యక్తి పోతే.. వ్యవస్థలోని సాంఘీక అసమానతలు, దోపిడి, హింస ఉన్నంత కాలం విప్లవ పార్టీల మనుగడ అలాగే కొనసాగుతుందని సంపత్ స్పష్టం చేసారు. నంబాల కేశవరావు ఆ పార్టీ నిర్మాణంలో ఒక ఉన్నతమైన ములస్థంభం అని, మిలటరీ పోరులో సుక్షిక్తుడైన నాయకుడని, ఆయన లేని లోటు ఉంటుంది. ఒక కేంద్ర స్థాయి నాయకునికి 100–150 మంది సెక్యూరిటీ భద్రత ఉంటుంది. వారిని అక్కడ కాపాడుకోగల్గుతారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు. సెంట్రల్ కమిటీలో చాలా మంది నేతలు ఉన్నారని పోలీస్ ఎన్ఐఏ ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అందులోనే ఒక నాయకున్ని మళ్ల కార్యదర్శిగా ఆ పార్టీ సెంట్రల్ నాయకత్వం ఎన్నుకుంటుంది. ఇప్పుడు దేశంలో ఆపరేషన్ కగార్ చేపట్టడంతో మావోయిస్టు పార్టీ అనేక స్థాయిల్లో బలహీనపడింది వాస్తవం. రానున్న రోజుల్లో పార్టీకి ఇలాగే దాడులు కొనసాగుతే మావోయిస్టు పార్టీ మరింత నష్టపోవల్సి వస్తుంది. అంతేకానీ, మావోయిస్టు పార్టీని 2026 మార్చి 31నాటికి నామరూపం లేకుండా చేస్తామన్నది అది జరిగేపనికాదు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం అనేక రాష్ట్రాలు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికి, పౌరహక్కుల సంఘాలు, ప్రజాసంఘాల విజ్ఞప్తులు మన్నించి, కేంద్ర ప్రభుత్వం బేషరతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నాము. మరోపక్క కేంద్ర కమిటీ నాయకుడు అజాద్ పేరుతో శాంతి చర్చలకు మేము సిద్ధమని, తుపాకులు పక్కన పెడుతామని మావోయిస్టు పార్టీ ముందుకు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం వారి విజ్ఞప్తులను బేఖాతరు చేయడంలో అంతార్యం ఏమిటి అని తిప్పారపు సంపత్ సూటిగా ప్రశ్నించారు. దేశంలో హింస, రక్తపాతం కోరుకుంటున్నారా..? అది ఎప్పటికి మంచిదికాదని, ప్రజాస్వామ్య విధానాలకు కట్టుబడి ఉండాలని ఎస్సి డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ డిమాండ్ చేసారు. నక్సలైట్ల విజ్ఞప్తిని పక్కన పెట్టి వేలాది మంది పోలీస్ బలగాలతో ఆపరేషన్ కగార్‌ను ఉధృతం చేయడాన్ని తిప్పారపు సంపత్ తప్పుబట్టారు. మావోయిస్టు పార్టీలోని అటు కేంద్ర కమిటీ, ఇటు ఆయా రాష్ట్రాల రాష్ట్ర కమిటీలు చర్చలకు సిద్ధమని, పదేపదే విజ్ఞప్తులు చేస్తున్నప్పటికి వారి విజ్ఞప్తులను బేఖాతరు చేయడం రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి హింసకు పాల్పడడం సరైంది కాదని సంపత్ అన్నారు.

**మావోయిస్టు పార్టీని మొత్తంగా తుడిచివేయడం సాధ్యమైన పనికాదు..**

మావోయిస్టు పార్టీలోని కేంద్ర కమిటీలోని కొన్ని పెద్ద తలలను, రాష్ట్ర కమిటీలోని ముఖ్యులను ట్రేస్ అవుట్ చేసి, అంతమొందిస్తే.. ఆ పార్టీని బలహీనపర్చిన వారమవుతాము. ప్రజల్లో ఆ పార్టీని నామరూపం లేకుండా చేసామని చెప్పుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది కానీ, పార్టీని నామరూపం లేకుండా తుడిచివేయడం సాధ్యమైన పనికాదని తిప్పారపు సంపత్ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గతంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చి, మొన్న మూడోవ సారి కష్టతరంగా అధికారంలోకి వచ్చిందని, దండకారణ్యాలలోని ఆదివాసీ సంపద అయిన నిధులు, నిక్షేపాలు, అపరమైన ఖనిజ సంపదను కార్పోరేట్ రంగ సంస్థలతో ఎంవోయులు కూదుర్చుకుని వారికి ఈ అధికారం ఉన్నలోపే కట్టబెట్టాలని మరోమారు అధికారిలోకి వస్తామో.. రామో..? అన్న భయంతో బిజెపి ప్రభుత్వం ఆదివాసీలకు అండగా ఉన్న మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని ముమ్మరం చేయడం ఇది అప్రజాస్వామిక చర్య అని తిప్పారపు సంపత్ అన్నారు. తెలుగు రాష్ట్రాలలో మావోయిస్టులతో చర్చలు జరపాలని అన్ని వర్గాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తుపాకులు దించి లొంగిపోవాలని డిమాండ్లు పెట్టడం సరైంది కాదని సంపత్ అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులతో ఇక చర్చలు ఏమి ఉంటాయి..? బేషరతుగా ఇరు వర్గాలు కాల్పుల విరమణ తేదీలు ఖరారు చేసి ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలు జరపాలని సంపత్ డిమాండ్ చేసారు. ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్న పాలక ప్రభుత్వాలు చర్చలకు అవకాశం కల్పించాలి. దండకారణ్యంలో ఆదివాసీ యువతి, యువకులు మావోయిస్టు పార్టీలో చేరి ఉద్యమంలో కొనసాగుతూ అపరేషన్ కగార్‌లో ఎదురుకాల్పుల్లో అమాయక ఆదివాసీలు, అక్కడి ప్రజలు పదులు, వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం, మీడియాలో వస్తున్న కథనాలలో ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతు న్నారని సంపత్ ఆవేదన వ్యక్తం చేసారు. ఆపరేషన్ కగార్ వల్ల దండకారణ్యంలో ఆదివాసీ ప్రజానికం కకవికలం అవుతున్నదని, వారి జీవనోపాదిని కోల్పోతున్నారని సంపత్ ఆందోళన వ్యక్తం చేసారు. రక్తపాతం ఆగిపోవాలి అంటే చర్చలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద మనస్సుతో అవకాశం కల్పించాలని ఎస్సి అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ డిమాండ్ చేసారు.

# ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి : ఐటి మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాతవార్త :**

ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలో బస్ డిపో సమీపంలో డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ టీ వర్క్స్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సాంకేతికత పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. మంథని పట్టణంలో టీ వర్క్స్ బృందం నుంచి 3 శిక్షకులను నియమిస్తామని, భావితరాలకు విజ్ఞాన నిలయం గా మంథని ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను పరిశీలించేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా వీటిని వినియోగించుకోవాలని అన్నారు. రైతులకు ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి వారికి వచ్చే వివిధ ఆలోచనలు కూడా కార్యరూపం దాల్చేందుకు సహాకారం అందిస్తామని అన్నారు. ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ కు దాదాపు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతమైన మంథనిలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ తీసుకొని వచ్చామని, భవిష్యత్తులో ఇక్కడ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చూపించి అనేక కంపెనీలను తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రోజు వారి జీవనంలో మనకు ఉన్న అనేక సమస్యలనుసాంకేతికతను వినియోగించి చిన్న చిన్న మార్పులు చేస్తే పరిష్కారం అవుతాయని మనకు ఆలోచన వస్తుందని, అటువంటి ఆలోచనలను వాస్తవ రూపంలో దాల్చేందుకు సహకారం అందించే దిశగా టీ వర్క్స్, డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ బృందం ఆధ్వర్యంలో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలను ఇక్కడ ఉన్న ప్రోటో టైపింగ్ యంత్రాల, మెషిన్స్ ద్వారా తయారీకి ప్రయత్నిస్తామని అన్నారు. రోజువారి సమస్యల పరిష్కారం ఆలోచనలు ముందుగా చిన్న స్థాయిలో తయారుచేసి సరిగ్గా పని చేసినట్లయితే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కూడా సహకారం అందుతుందని అన్నారు. డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ కు వయసుతో సంబంధం లేకుండా వినూత్న ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చి వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సంచాలకులు జోగేందర్, ఆర్డిఓ సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ప్రోటోకాల్ లొల్లీ...

మొదటిపేజీ తరువాయి

రెండు పార్టీల నాయకులు వాగ్వివాదం, తోపులాటలకు పాల్పడడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. సిరిసిల్ల పట్టణంలోని కెటిఆర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ సిఎం పోటోతో నాయకులు సోమవారం కార్యాలయం ముట్టడికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు కూడ క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకోవడంతో గొడవ పెరిగిపోయింది. రెండు పార్టీల నేతలు నినాదాలు చేస్తూ ముందుకు రావడం ఒకరినొకరు తోసుకోవడం, వాగ్వివాదం జరిగింది. అప్పటికే పోలీసులు క్యాంపు కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య గొడవ పెరుగుతుండడంతో పోలీసులు లాఠీచార్జీ చేశారు. ఇరు పార్టీల నాయకులను పోలీసులు చెదరగొట్టారు. కాంగ్రెస్ నాయకులను వాహనంలో పోలీసులు తీసుకెళ్ళారు. పోలీసుల లాఠీచార్జీలో పలువురు బిఆర్ఎస్ నాయకులకు స్వల్ప గాయాలు కాగా పట్టణ సిఐ కృష్ణకు గాయమైంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం పోటో పెట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తూ సిఎం పోటోతోపాటు తెలంగాణ తల్లి పోటోతో క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. ఈ ఆందోళనలో సిఎం పోటో కిందపడి పగిలిపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తు నినాదాలు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాకా ప్రోటోకాల్ పాటించడం లేదని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. క్యాంపు కార్యాలయంలో సిఎం పోటో పెట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడంతో గొడవ ప్రారంబమైంది. క్యాంపు కార్యాలయం ఎదుట ఇరు వర్గాలు పరస్పరం అరుచుకోవడం తోపులాటలు జరుగడంతో పోలీసులు లాఠీలతో చెదరగొట్టారు. మొదటి బైపాస్ రోడ్డులో ఉన్న క్యాంపు కార్యాలయం రెండు పార్టీల నాయకుల అరుపులతో చాలసేపు ఉద్రిక్తత వాతవరణం నెలకొంది. బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి వాహనంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారు.

# వ్యక్తిగత విమర్శలు తప్ప కాంగ్రెస్ నేతలు రైతులకు చేసిందేమీ లేదు

**-ధాన్యం వెంటనే కాంటా వేసి నగదును రైతు ఖాతాల్లో జమా చేయాలి**

**-బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ డిమాండ్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

ధాన్యం విషయంలో రైతుల పక్షాన ప్రశ్నించిన వారిపై కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలు చేయడం తప్పా రైతులకు ఒరగబెట్టిందేమీ లేదని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ, పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని ఐకెపి సెంటర్‌లో కాంటా కోసం పోసిన దాన్యం కుప్పలు తడవడంతో రైతు కన్నీరుమున్నీరయ్యారని, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం రైతులకు న్యా యం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు సురేష్ రెడ్డి ప్రశ్నిస్తే అప్పన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సురేష్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలకు పాల్ప డ్డారని గుర్తు చేశారు. మరి అప్పన్నపేట గ్రామంలో ధాన్యం కుప్పలు తడిసి నష్టపోయిన రైతుకు ఏమి సమాధానం చెబుతారని నిలదీశారు. ముందు పాలనపై దృష్టిని సారించి తర్వాత ఇతరులపై విమ ర్శలు చేస్తే బాగుంటుందని వారికి హితవు పలికారు. రైసు మిల్లర్లతో అధికారులు, రాజకీయ నాయకులు కక్కుర్తిపడి ధాన్యం కొనుగోలు చేయడంలో తాత్సా రం చేస్తున్నారని, వర్షాకాలం ప్రారంభమైనా ఐకెపి సెంటర్లలో ఇంకా ధాన్యం నిల్వ ఉండటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కాంటావేసి నగదును రైతుల ఖాతాల్లో జమా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఇగురం రామస్వామి, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి అంజి, రేండ్ల వేణు, దేవిడి రజనీకర్ రెడ్డి, యాతం అనిల్, నారగోని సాయికిరణ్, ఆకారపు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జూన్ 3వ సోమవారం నాడు ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసుకునేందుకు మెగా క్యాంప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్‌లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిం చాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచిం చారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు. పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం స్కూల్స్ స్టార్ట్ చేశాక క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో యూఐడిఏఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్రా, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఈడిఎం కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో నడి రోడ్డుపైనే మహిళ దారుణ హత్య

**-భూ వివాదమే హత్యకు కారణమంటున్న స్థానికులు**

**-హత్య చేసి పోలీసులు ఎదుట లొంగిపోయిన నిందితుడు**

**-ఆందోళనకు దిగిన మృతురాలి బంధువులు**





చందుర్తి మే 26 ప్రభాతవార్త:

భూ వివాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఓ మహిళను రోడ్డుపైనే వేట కొడవలితో దారుణంగా హత్య చేసిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. కాగా హత్య చేసిన నిందితుడు హత్య చేసిన కొడవలితో చందుర్తి పోలీసులు ఎదుట వెంటనే లొంగిపోయాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... చందుర్తి మండల కేంద్రా నికి చెందిన బొల్లు మల్లవ్వ (57) అనే మహిళ గ్రామ శివారులోని పెద్దమ్మ గుడి వద్ద ఉన్న వ్యవసాయ పొలం, పశువుల కొట్టం వద్దకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పెద్దమ్మ గుడి సమీపం లోని వేట కొడవలితో మరిది కుమారుడైన బొల్లు మనోజ్ అనే రౌడీషీటర్ భూ వివాదాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డుపైన అతి కిరాతకంగా నరికాడు, రక్తం మరకలతో ఉన్న మల్లవ్వను చూసి పోలీసులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకోవడంతో అప్పటికే మల్లవ్వ మృతి చెందింది, హత్య చేసిన నిందితుడు గత రెండు సంవత్సరాల క్రితం మండల కేంద్రంలో గంగారం అనే వృద్ధుడిని అతి దారుణంగా హత్య చేశాడు., హత్య చేసిన నిందితుడు పోలీసులకు లింగిపోవడంతో నిందితున్ని పోలీసులు వేములవాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు, మల్లవ్వ హత్యను జీర్ణిం చుకోని కుటుంబ సభ్యు లు, బంధువులు వేముల వాడ కోరుట్ల ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు, సోమవారం రాత్రి వరకు ఆందోళన కొనసాగింది, నిందితున్ని కఠినంగా శిక్షిం చాలని ఆందోళన చేపట్టారు, పోలీసుల హామీతో ఆందోళన విరమించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ఎంజయ్య ఆధ్వర్యంలో పోలీసులు చందుర్తిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నడిరోడ్డు పైన దారుణ హత్య జరగడంతో మండల ప్రజలు భయాందోళనకు గురయ్యారు,

## నేరాలు-దారుణాలు

# ఫేక్ అకౌంట్లతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల పేర్లతో సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల ఫొటో, పేర్లతో ఫేసుబుక్, వాట్సాప్‌లలో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి అందరికీ ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను పంపి అక్సెప్ట్ చేసి వారిని డబ్బులు అడగడం, అధికారి ఫ్రెండ్, బంధువులు, ఆర్మీ అధికారి ట్రాన్స్ ఫర్ కావడం వలన ఇంటికి సంబంధించిన సామాన్లు తక్కువ ధరకు అమ్మడం జరుగుతుందని, పుట్టినరోజు సందర్భంగా బహుమతులు పంపించే విధంగా చాట్ చేయడం, పోలీస్ అధికారి ప్రొఫైల్ ఫోటో చూసి వారే చాట్ చేస్తున్నారని నమ్మి మోసపోవద్దని, ఎవరూ కూడా అకౌంట్‌కు డబ్బులు పంపొద్దని సూచించారు. రోజురోజుకూ సైబర్ నేరగాళ్లు పేట్రేగి పోతున్నారని, కొంత కాలం క్రితం దీనికి సామాన్యులే బాధితులుగా ఉండేవారని, కానీ ఇప్పుడు ప్రముఖులు, పోలీస్ అధికారుల పేరు మీద నకిలీ అకౌంట్లను తెరిచి వారే మాట్లాడుతున్నట్టు అవతల వారిని నమ్మించి డబ్బు అవసరం ఉన్నట్టు, తక్కువ ధరలో ఫర్నిచర్, ఇతర సామాన్లు పొందవచ్చని నమ్మించి సొత్తు కాజేచేస్తున్నారని తెలిపారు. పోలీస్ అధికారి స్వయంగా చాట్ చేస్తున్నారనే భావన ఎదుటివారిలో కల్పిస్తున్నారని, పోలీస్ అధికారులు ఎవ్వరు కూడా తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను యాక్సెప్ట్ చేయడం, చాటింగ్ చేయడం జరగదని, ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సిపి ప్రజలకు సూచించారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణ శివారులోని గుండ్ల చెరువు పోచమ్మ దేవాలయ సమీపాన గొల్లవాడకు చెందిన సింగరవేణి శ్రీనివాస్ గేదె విద్యుదాఘాతంతో సోమవారం మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. గేదె దేవాలయ సమీపాన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమీపాన మేత మేస్తుండగా విద్యుత్ షాక్ వల్ల గేదె మృతి చెందిందని, దీనివల్ల రైతుకు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని వారు తెలిపారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేగురుపల్లి గ్రామంలోని సోమవారం బహిరంగ ప్రదేశంలో అక్రమంగా జూదం ఆడుతున్న ఐదుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం అదుపులోకి తీసుకున్నారు.టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు, మానకొండూరు పోలీసులు పక్కా సమాచారంతో వేగురుపల్లి గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో, బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకునీ. వారి వద్ద నుండి జూదం ఆడుతున్న రూ. 10,460/ నగదు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిలో సుంకా శంకరయ్య, 55 ఎట్టవాణి సంపత్, 48 బురుగు రవీందర్, 55 , చెల్లపల్లి గోపాల్ 55, చితకాయల శ్రీనివాస్, 54 లు వున్నారు.అరెస్ట్ చేయబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మానకొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## స్వదేశానికి చేరుకున్న యువకుడి మృతదేహం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన బూడిద ఎల్లయ్య కవిత దంపతుల పెద్ద కుమారుడు బూడిద చందు (22) అనే యువకుడు గత నెల రోజుల క్రితం దుబాయ్ కి కూలీ పని నిమిత్తం వెళ్ళినాడు. గత వారం రోజుల క్రితం తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో అక్కడే దుబాయ్ లో హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా లోబీపీ అయి, వెంటనే హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. వారం రోజుల తర్వాత మృత దేహం ఓగులాపూర్ కు చేరడంతో కుటుంబ సభ్యులు తీవ్రంగా రోదించారు. చేతికి అంది వచ్చిన కొడుకు మృతి, తట్టుకోలేక తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు.ఎలాంటి ఆస్తిపాస్తులు,భూములు లేకపోవడంతో బ్రతుకుతెరువు కోసం దుబాయ్ వెళ్ళిన చందు మృతి అత్యంత బాధాకరం అని బంధుమిత్రులు, స్నేహితుల, రోదనల మధ్య చందు అంత్య క్రియలు సోమవారం రోజున ముగిశాయి .

## క్రీడాకారుల కోసం ఫ్రెండ్లీ పోటీలు ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న వాలిబాల్ వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా సోమవారం రోజున అండర్19 లోపు క్రీడాకారుల కోసం ఫ్రేండ్లీ పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలను జూలపల్లి హెడ్ కానిస్టేబుల్ శాంతయ్య,కానిస్టేబుల్ స్వామి ప్రారంభించారు.ఈ పోటీలలో గర్రెపల్లి,కమ్మరఖాన్ పేట, పెద్దాపూర్, జూలపల్లి గ్రామ క్రీడాకారులు పాల్గొన్నారు.ఇందులో ఫస్ట్ ప్లేస్ జూలపల్లి టీమ్,సెకండ్ ప్లేస్ గర్రెపల్లి టీమ్ లు గెలుపొందయి.వీరికి షీల్డులు అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూలపల్లి సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు బుసారపు రవీందర్ గౌడ్ జన్మదిన సందర్భంగా క్రీడాకారులకు కూల్ డ్రింక్స్ స్పాన్సర్ చేయడం జరిగింది.జూలపల్లి గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి క్రీడాకారుల కోసం సమోసలు స్పాన్సర్డ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోచ్ కూసి రాకేష్,సీనియర్ క్రీడాకారులు బొమ్మనవేని సతీష్,ఆవుల రాజు, చేపురి మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేధింపులతో యువకుడి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త:



ఓ యువకుడు తన సెల్ ఫోన్ లో ఆన్ లైన్ ద్వారా లోనుగా తీసుకొన్నగా, మీరు ఇంకా డబ్బులు చెల్లించాలని ఆ బ్యాంకు వారి వేధింపులు తట్టుకోలేక నేను ఆత్మహత్య చేసుకుంటున్నాని, నాకు అప్పు ఇచ్చిన వారికి డబ్బులు కడుతున్నప్పటికీ డబ్బులు చెల్లించడం లేదని వారి వేధింపులు తట్టుకోలేక పోతున్నానని వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేసి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మానకొండూరు మండలం గట్టు దుద్దెనపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. మానకొం డూరు సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. గట్టు దిద్దనపల్లి గ్రామానికి చెందిన పప్పు బక్కమ్మ లచ్చయ్య దంపతులకు ముగ్గురు కుమారులు, చిన్న కుమారుడు ఆంజనేయులు (25)అనే యువకుడు తన మొబైల్ ద్వారా ఆన్లైన్లో ద్వారా అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న అప్పును ఆ ఆన్లైన్ బ్యాంక్ వారికి డబ్బులు చెల్లించినప్పటికీ ఆ బ్యాంకు వారి వేధింపులు తట్టుకోలేక నెల క్రితమే పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడగా కొద్ది రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆరోగ్యం బాగు కాగానే మళ్లీ బ్యాంకు వారు వేధిస్తున్నారని తన బావ, కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేసి, వారి వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, గ్రామ సరిహద్దులోని గుట్టల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకుంటున్నానని తెలియజేశాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు గుట్ట ప్రాంతానికి వెళ్లగా ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆంజనేయులు మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టి మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి తండ్రి లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ సంజీవ్ తెలిపారు.

## రాజీవ్ యువ వికాస లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిపొందుటకు దరఖాస్తు చేసుకున్న బీసీ కార్పొరేషన్ల లబ్ధిదారులకు మున్సిపల్ కమీషనర్ మారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిఈఈ సురేష్, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఐ క్రాంతి, వివిధ బ్యాంకుల మేనేజర్ లు, ఫీల్డ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

## కరోనా పేరిట ప్రజలను భయాందోళనకు గురి చేయవద్దు

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రపంచ వ్యాప్తంగా కరోనా పేరిట జరిగిన విధ్వంసం ముందే మళ్లీ మనల్ని భయాందోళనకు గురిచేసే గందరగోళం పునరావృతం అవుతుందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకర్లతో పేట భాస్కర్ మాట్లాడుతూ కేవలం భయాం దోళన వల్లే చాలా మంది గతంలో మృతి చెందారని ఇకపై అలాంటి సమస్యలు రాకూడదని దానికి దేశ పౌరులుగా మనందరి బాధ్యతగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న పుకార్లు నిజమైన వాటిని పదేపదే పెట్టడం వల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతుందన్నారు. మున్సిపల్ కార్మికులు, వైద్యులు, సిబ్బంది, పోలీసులు, రెవెన్యూశాఖ, పాత్రికేయులు ప్రజలను అప్రమత్తం చేయడంలో వారిని రక్షి ంచడంలో కీలక పాత్ర పోషించారని భవిష్యత్తులో కూడా వారి సేవలు వుంటాయన్నారు. సోషల్ మీడియాలలో వ్యాపార దృక్పథంతో ప్రజలను భయాందోళనకు గురిచేసి లబ్ది పొందాలని చూడడం కొందరు మానుకోవాలన్నారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**-పోలీసుల అదుపులో 7 గురు, 12,750రూపాయలు స్వాదీనం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ నగర లో ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 గురుని అదుపులోకి తీసు కొని వారి వద్ద నుంచి రూ.12,750 /రూపాయలు, 7 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని పట్టణ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ దాడులలోకానిస్టేబుల్స్ అఫ్రోజ్, కమలాకర్, ఖాసీం పాల్గొన్నారు.

## కార్లు ఢీ..పలువురికి గాయాలు

**-పుష్కరాలకు వెళ్లివస్తుండగా ఘటన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకి వెళ్లి తిరిగి వస్తుండగా పెద్దపల్లి మండలం పెద్దకల్వల వద్ద ఒకటికొకటి 3 కార్లు వెనక నుంచి ఢీకొన్నాయి. గుర్తుతెలియని వాహనం ఒక కారును ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. ఈప్రమాదంలో కారు బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. హుటాహుటిన 108 ద్వారా గాయపడ్డ వారిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. సంఘటన స్థలాన్ని పెద్దపల్లి పోలీసులు సందర్శించి విచారణ చేపట్టారు.

# కోరుట్ల వార్త



## యువకుని రక్తదానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన బువ్వ గంగారాం కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో అత్యవసర చికిత్స నిమిత్తం చేరింది. ఆ ఎ ం ం న ం పరీక్షి ంచిన వైద్యులు ఓ నెగటివ్ రక్తం అవసరమని తెలిపారు. విషయం తెలిసిన సిరికొండ గ్రామానికి చెందిన సేవ భారత్ సభ్యుడు కోడిపెల్లి అనిల్ రెడ్డి సమాచారం తెలుపగా అనిల్ రెడ్డి వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం అందజేశారు. రక్తదానం చేసిన యువకున్ని ఆసుపత్రి వైద్యులు, రోగి బంధువులు, స్నేహితులు పలువురు అభినందించారు.

## రైతులను మోసం చేయవదు

**రైతులు విత్తనాలు ఎరువులు కొంటే రసీదులు పొందాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నాణ్యమైన ఎరువులు తో పాటు విత్తనాలు రైతులకు విక్రయించాలని , ప్రతి రైతు తప్పనిసరిగా రసీదు పొందాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుకలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం విత్తన , ఎరువుల డీలర్ ల సమావేశం లో జగిత్యాల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా బిల్లు తీసుకోవాలి. విత్తనాల అమ్మక ధర ఎప్పటికీ ఎంఆర్పి కంటే ఎక్కువ ఉండకూడదు. విత్తనాల గడువు తేదీని తప్పకుండా పరిశీలించాలి.లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మకూడదు. బీటీ3 కాటన్ విత్తనాలు, లూస్ విత్తనాలు, నకిలీ విత్తనాలు మరియు గడువు తీరిన విత్తనాల అమ్మకాలు పూర్తిగా నిషిద్ధం. ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. విత్తన డీలర్లు తగిన రికార్డులు నిర్వహించాలి. ప్రతి మండలంలో విత్తన టాస్క్ ఫోర్స్ ఉండి, వీటిలో మండల వ్యవసాయ అధికారి మరియు ఉప ఇన్స్పెక్టర్ లు ఉంటారు. ఈ టాస్క్ ఫోర్స్ లు అన్ని విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేస్తాయి.విత్తనాల సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుడు లేదా జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలి.ఎరువుల విషయమై:ఎరువులు కేవలం (ఈపాస్) ద్వారానే అమ్మాలి. యూరియా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మితే తీవ్ర చర్యలు తీసుకోబడతాయి. ఈ పాస్ డేటా మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సరియైనవిగా ఉండాలి. యూరియా పంపిణీ కేవలం రైతుల ఆధార్ కార్డ్ ఆధారంగా చేయాలి.ఎరువులపై ఏవైనా సమస్యలు ఉన్నా, రైతులు మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుడు మరియు జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించగలరు.

# సనాతన ధర్మ రక్షకులు.దేశం,ధర్మం కోసం పోరాడిన వారి చరిత్రను భవితరాలకు అందించాలి.

అహల్యాబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండల కేంద్రంలోని లలితాంబా ఆలయంలోపుణ్యశ్లోక,లోకమాత, రాజమాత రాణి అహల్యాబాయి హోల్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగాఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులను శాలువాలతో సత్కారించారు. ఈసందర్బంగా అహల్యాబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అహల్యాబాయి బాల్యం నుండే గొప్ప శివ భక్తురాలని ఆమె భక్తికి మెచ్చి ఎనిమిదేళ్ల వయసులోనే ఇండోర్ రాజు అయిన మల్హార్ రావు హోల్కర్ అహల్యాబాయి తండ్రిని ఒప్పించి తన కొడుకు అయిన ఖండేరావుతో వివాహం జరిపించారని అన్నారు. ఒక గొర్రెల కాపరి కుటుంబంలో పుట్టిన అహల్యాబాయి పెళ్లి తర్వాత అనతికాలంలోనే భర్తను, మామను, కొడుకును కోల్పోయిన పట్టువదలని విక్రమార్కుడిలా ఇంతింతై వటుడింతై అన్నట్లుగా రాజ్యాధికారం చేతబూని స్వయంగా 500 మంది మహిళలతో సైన్యం ఏర్పాటు చేసుకొని శత్రువులపై పోరాడి తన సంస్థానాన్ని సురక్షితంగా పాలించిన గొప్ప యోధురాలు అని అన్నారు.మొఘలుల చేత ధ్వంసం చేయబడ్డ దేవాలయలైనా కాశి, మధుర, అయోధ్య,పూరి జగన్నాథ్, శ్రీశైలం, వైద్యనాథ్, కేదారినాథ్, త్రయంభకేశ్వర్ లాంటి 157 దేవాలయాలను ధార్మికమైన దాతృత్వంతో సొంతడబ్బుతో పునరుద్ధరించి హిందుత్వం పట్ల, సనాతన ధర్మం పట్ల తనకున్న చిత్తశుద్దిని చాటుకున్నారని అన్నారు. అంతేకాకుండ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటక్ నుంచి కటక్ వరకు జీర్ణోద్ధరణకు గురైన వందలాది గుళ్లను పునర్నిర్మించారని భక్తుల సౌకర్యార్థం ధర్మశాలలు నిర్మించారని నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న ఆలయాలకు భక్తులు నడవడానికి వీలుగా రోడ్లను నిర్మంచారని అన్నారు.ఇలాంటి చరిత్ర కలిగిన భారతదేశ రాణుల, రాజుల చరిత్రను బావితరాలకు తెలియనీయకుండా భారతీయ సనాతన ధర్మాన్ని మరుగున పడేసేందుకు స్వాతంత్ర్యనంతరం వరుసగా అయిదు పర్యాయాలు కాంగ్రెస్, కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నవారిని విద్యా మంత్రులుగా చేసి భారతీయుల అసలైన చరిత్రను భ్రష్టు పట్టించి అక్బర్, బాబర్, అలెగ్జాండర్ ల చరిత్రను మాత్రమే పాఠ్యపుస్తకాల్లో చేర్చి భారతీయ విద్యార్థుల మస్తకంలోకి పుస్తకం రూపంలో ప్రాథమిక దశనుండే విషం ఎక్కించారని అయినా భారతీయ జీవన విధానం, సనాతన దర్మాన్ని అంతం చేయలేకపోయారని దానికి స్ఫూర్తి అహల్య బాయి లాంటి వారియొక్క కృషి, పట్టుదల, పరిపాలన విధానమే కారణం అని అన్నారు.నరేంద్ర మోదీ గారు కూడ రాణి అహల్యాబాయిని స్ఫూర్తిగా తీసుకొని అమెరికా, లండన్,సౌదీ, దుబాయ్ ఇతర దేశాలలో గుళ్ళు నిర్మించారని అదే స్ఫూర్తితో ఆపరేషన్ సిందూర్ పేరుతో సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ లు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టి కరిపించారని అన్నారు. రానున్న నూతన విద్యా విధానంలో భారతదేశ వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యంశాలుగా చేర్చి భావితరాలకు భారతీయుల గొప్పతనాన్ని తెలియ జెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎన్నో దేశాలు కాలగర్భంలో కలిసిపోయినా సనాతన ధర్మం ఇంకా బతికిఉండి ప్రపంచానికి దిశ నిర్దేశం చూపించే స్థాయిలో ఉందంటే దానికి మూల కారణం అర్చకులేనని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సురతాని భాగ్యలక్ష్మి,కమిటీ సభ్యులు సంబారి కళావతి, దురిశెట్టి మమత, రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూమేష్, అందె శంకర్, గంగరాజం, అశోక్, అజయ్, శంకర్, లక్ష్మి, గంగాధర్, వెంకటాద్రి, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# రైతులు అధైర్యపడద్దు.. అండగా ఉంటాం -మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త:



అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టగా తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని అధికారులను ఆదేశించారు.తమ రైతుల సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా చూస్తామని,ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు.గతం కంటే ఈసారి రైతులు వరి పంటను అధికంగా పండిస్తున్నారని అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిలర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి తూకాన్ని ప్రారంభిం చడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు,యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, మండ రమేష్ అత్తినేని గంగారెడ్డి, తలారి నాగమణి రాజేష్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఉప్పు లక్ష్మణ్,సత్యం,జలపతి రెడ్డి కొసరి మహేష్ ,మధు,పాదం రాజు,జలందర్ నాగరాజు ,సాగర్,సంతోష్,రైతులుతదితరులు పాల్గొన్నారు.

---

# తీవ్రంగా గాయపడ్డ హామాలీ కార్మికునికి రూ.10 లక్షల పరిహారం కల్పించాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపల్లి రవీందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తీవ్రంగా గాయపడ్డ హామాలీ కార్మికుడు నక్క లక్ష్మయ్యకు ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. పాలకుర్తి మండలంలోని జయ్యారం గ్రామంలో హమాలీ కార్మికుడు నక్క లక్ష్మయ్య 12 రోజు క్రితం ఐకెపి సెంటర్‌లో వడ్లు లోడ్ చేస్తుండగా, బస్తాలు జారీ లారీ పై నుంచి కిందపడి పోవడంతో వెన్నుపూసకు తీవ్ర గాయాలు కాగా చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం సిఐటియు నాయకులు పరామరవ్శించారు. ఈ సందర్భంగా సీపల్లి రవీందర్ మాట్లాడుతూ లారీ లోడు వేస్తున్న సందర్బంగా వడ్ల బస్తాలు జారీ కిందపడగా వెన్నుపూస క్రాక్ ఇవ్వడం చాలా బాధాకరం, వర్షాకాలం సమీపిస్తున్న కారణంగా జిల్లా కలెక్టర్ నుంచి, సొసైటీ నుండి ఐకెపిలో వడ్లు ఉండకూడదని, త్వరగా కావాలని కార్మికులను అనేక సందర్భాల్లో ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని, ఇలాంటి సందర్భంగా కార్మికులకు జరగరానివి జరిగితే మాకు సంబంధం లేనట్టుగా జిల్లా యంత్రాంగం సొసైటీ, ఐకెపి చెర్మన్ వ్యవహరించడం సరైంది కాదని, కార్మికుడు వెన్నుపూస ప్రాబ్లంతో మూడు నుండి ఆరు నెలల విశ్రాంతి అవసరం అని అన్నారు. లక్ష్మయ్య కుటుంబం చాలా పేద కుటుంబమని, తను పనిచేస్తే తప్ప కుటుంబం గడవ లేని పరిస్థితిలో ఉందని, ఆ కుటుంబానికి నష్టపరిహారం 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు కొత్తూరీ సదానందం, నాంపల్లి భూమయ్య, లెక్కల విష్ణు, కొత్తూరీ మల్లేశం, చింతకింది భూమయ్య, లింగయ్య, మేకల లచ్చయ్య, చింతకింది మల్లేశం, మెరుగు పర్వతాలు, లచ్చయ్య, లింగయ్య, రాజేష్, స్వామి, లక్ష్మణ్, రాజ య్యతది తరులున్నారు.


---

# పుట్ట మధు పై పిర్యాదు

కాళేశ్వరం,మే 26,ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పై కాంగ్రెస్ నాయకులు పిర్యాదు చేశారుసీనియర్ ఐఏఎస్ మహిళా అధికారి దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తో అయన పై చర్యలు తీసుకోవాలని వారు పిర్యాదులో కోరారు

---



## జగిత్యాల వార్త

# అమాయకులను టార్గెట్ చేస్తూ ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా లో ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి రూరల్ మండలం తాటి పెల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులకు బజాజ్ ఫైనాన్స్ క్రెడ్బి కంపెనీలు లోన్ కట్టాలని లోన్లతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులకు ఫోన్ చేసి వేధిస్తున్నారని సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది ముక్కు ముఖం తెలియనీ వారికి లక్షల రూపాయలు లోన్లు ఇచ్చి ఆ లోన్లను కట్టాలని ప్రతిరోజు ఫోన్ చేసి వేధిస్తున్నారని మధ్యతరగతి కుటుంబానికి చెందిన తాము బ్రతకడానికి కష్టంగా ఉందని రోజు వారి పనులు చేసుకుని బ్రతికే నిరుపేదలను కొందరు ఫైనాన్స్ ల పేరుతో మోసం చేస్తూ ఉన్నారని తమకు లోన్ తీసుకున్న వ్యక్తితో ఎలాంటి సంబంధం లేదని అయినా కానీ ఫైనాన్స్ కంపెనీ వాళ్ళు తమను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు డిబార్

జగిత్యాల బ్యూరో ,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉదయం కథలాపూర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో నలుగురు విద్యార్థులు కోరుట్ల గవర్నమెంట్ జూనియర్ కళాశాల బాయ్స్ పరీక్ష కేంద్రంలో ఇద్దరు విద్యార్థులను రాష్ట్ర పరిశీలన బృందం డిబార్ చేశారు సోమవారం ఉదయం జిల్లావ్యాప్తంగా 1970 మంది విద్యార్థులకు గాను 1870 మంది విద్యార్థులు హాజరయ్యారు మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 581 మంది విద్యార్థులకు గాను 583 మంది విద్యార్థులు హాజరయ్యారు కథలాపూర్ కోరుట్ల రెండు పరీక్ష కేంద్రాలు మినహా జిల్లాలోని మిగతా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు.

# సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో సర్వీస్ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి, సింగరేణి, మున్సిపల్ అధికారులతో పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో రూ.25కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అత్యుత్తమ నాణ్యతతో, నిర్దేశిత సమ యంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ భద్రత, వాహనదారుల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్ విస్తరణ ఇక్కడ ఎంతో అవసరమని అన్నారు.

# చర్చి ఫాదర్ మృతిపట్ల సంతాపం

చెన్నారావుపేట, మే 26, ప్రభాతవార్త

చర్చి ఫాదర్ మృతిపట్ల మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామస్తులు సంతాపం ప్రకటించారు. గ్రామానికి చెందిన ఏటుకూరి రసాయేల్ నల్గొండ జిల్లా కొండమల్లెపల్లిలో చర్చిఫాస్టర్‌గా పనిచేస్తున్నారు. కాగా అక్కడే ఫాస్టర్ ఆదివారం మృతిచెందారు. ఈ మేరకు స్వగ్రామం తిమ్మరాయినిపహాడ్‌లో మాజీ సర్పంచ్ కొండవీటి పావని, ప్రదీప్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఫాస్టర్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చర్చిఫాదర్‌తో పాటు ఆయన చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలంటూ మౌనం పాటించారు.

# రాజీవ్ యువ వికాసాన్ని తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు

**-సిబిల్ స్కోర్ అవసరం లేదంటున్న ఉపముఖ్యమంత్రి**

**- సిబిల్ స్కోర్ అవసరం అంటున్న బ్యాంకర్లు**

మల్లాపూర్ ప్రభాతవార్త:





మల్లాపూర్ మండల ఎంపీడీవో ఆఫీస్ వద్ద రాజీవ్ యువ వికాస్ ఇంటర్వ్యూల కొరకు అప్లై చేసుకున్నటువంటి అభ్యర్థులు దాదాపు 10 గ్రామాల యువత రావడం జరిగింది. గత మూడు రోజుల క్రితం ఇంటర్వ్యూలలో సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న వారి పేర్లను గోడలపై అతికించి వాళ్ళ పరువు తీసినటువంటి ఎంపీడీవో, ఈరోజు సెలెక్టెడ్ లిస్టు పేరుతో ఇంటర్వ్యూల కంటే ముందే సిబిల్ స్కోర్ లేని వాళ్ళ పేర్లను తీసేసి కొంతమంది అభ్యర్థులతో సెలెక్టెడ్ లిస్టుపెట్టి వాళ్లకు మాత్రమే ఇంటర్వ్యూ ఉందని గోడలపై సెలెక్ట్ లిస్టు అంటివేసి, ఎంపీడీవో సెలెక్టెడ్ లిస్టులో ఉన్న వాళ్లకు మాత్రమే ఇంటర్వ్యూ ఉంటుందని ముందుగా చెప్పడం జరిగింది. దానితో చాలామంది అక్కడి నుండి చాలామంది అభ్యర్థులు వెనుతిరగడం జరిగింది. ఈ విషయాన్ని అక్కడే ఉన్న అడ్వకేట్ ఎర్ర రమేష్ ఎంపీడీవో ను అడగగా అవును కేవలం సెలెక్ట్ లిస్టులో పేర్లు ఉన్నవాళ్లకు మాత్రమే ఇంటర్వ్యూ ఉంటుందని, కలెక్టర్ ఆదేశాల మేరకు మేము ఈ విధంగా చేస్తున్నామని అందరి ముందు చెప్పడం జరిగింది. మళ్లీ అరగంట తర్వాత పాత్రికేయుల ముందట మాట మార్చిన ఎంపీడీవో అప్లై చేసుకున్న అందరికీ ఇంటర్వ్యూ ఉంటుందని చెప్పారు. చాలామంది అభ్యర్థులు పైన ఇంటర్వ్యూ జరిగే హాల్ కి వెళ్లారు, ఇంటర్వ్యూ చేసే అధికారులు మొదటగా కొందరిని వాళ్ల పేరు లేదని వాళ్ళకి ఇంటర్వ్యూ లేదని తిరిగి పంపించడం జరిగింది. దానిని మళ్లీ అడ్వకేట్ ఎర్ర రమేష్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మళ్లీ పైన అందరికీ ఇంటర్వ్యూ ఉందని చెప్పారు. అప్పటికే ప్రజల్లో ఆందోళన మొదలైంది ఇంతకుముందే సెలెక్ట్ లిస్టులో మా పేరు లేదని వెళ్ళిపోయ్యున్నారు మళ్లీ పేరు లేకుండా ఇంటర్వ్యూ అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఎట్టకేలకు చివరగా తూతూ మంత్రంగా అందరితో ఇంటర్వ్యూలు తీసుకు న్నారు. కాని గత రెండు రోజుల క్రితం సిబిల్ స్కోర్ తక్కువగా ఉందని రిజెక్ట్ లిస్టులో పెట్టి ఇంటర్వ్యూ చేయకుండా రిటర్న్ చేసినటువంటి వాళ్ళ పరిస్థితి ఇప్పుడు ఏంటి, వాళ్లకు మళ్ళీ ఇంటర్వ్యూ ఉంటుందా లేదా. ఈ విధంగా ప్రజల మనోభావాలతో అధికారులు ఆడుకోవడం సమంజసం కాదు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ వికాస్ ద్వారా వాళ్ల బ్రతుకులు మారుతాయి అని యువత చాలా మంది అప్లై చేసుకుంటే అక్కడ వచ్చిన అందరికీ నిరాశే ఎదురయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు సిబిల్ స్కోర్ లేదని చెప్పిన మాటలు నమ్మి ఈరోజు చాలామంది రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకున్నారు కానీ వాళ్ల మాటలు అంతా ఉత్తదేనని ఈరోజు మల్లాపూర్ మండల కార్యాలయంలో రుజువైంది అని అడ్వకేట్ ఎర్ర రమేష్ మాట్లాడడం జరిగింది.

# మెట్‌పల్లి వార్త

## ఇబ్రహీంపట్నం ఎస్ఐకి సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇటీవల ఉత్తమ ఎస్‌హెచ్‌ఓగా రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా సన్మానం పొందిన ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ను మండలంలోని గోదూరు, తిమ్మాపూర్ ఆటో యూనియన్ సభ్యులు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో శాలువాతో సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు రావడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోదూరు, తిమ్మాపూర్ ఆటో యూనియన్ సభ్యులు గుట్టయ్య, రాజయ్య, నవీన్, నరేష్, నర్సింగ్, శ్రీనివాస్, దేవేందర్, ప్రోతీన్, నారయ్య, అసాంత్, శేఖర్, సురేష్ శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# సౌర విద్యుత్ ను ప్రోత్సహించే బృహత్తర పథకం పిఎం కుసుమ్

**ఐదు సంఘాల్లో ప్రతిష్టాత్మకంగా**

**సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఒప్పందం**

**ఐటి మంత్రి శ్రీధర్ బాబు**

మంథని -ప్రభాతవార్త:

సౌర విద్యుత్ ను ప్రోత్సహించే బృహత్తర పథకమే పిఎం కుసుమ్ అని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం పిఎం కుసుమ్ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు గ్రామంలో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్రాజెక్ట్ ఎంవోయు కుదుర్చుకున్న సందర్భంగా మంథని సహకార సంఘంలో సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఐటి, పరిశ్రమలు, శాసన సభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నాప్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కెడిసిసి బ్యాంక్ జిల్లా సిఈఓ సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పీడిసి సెల్ ఇన్చార్జ్ సత్యనారాయణ, ఎన్విడిసిఎల్ ఎస్ఈ, పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా విద్యుత్ ఉత్పాదన చేయడంతో పాటు రైతులు తమ విద్యుత్ అవసరాలను తీర్చుకో వచ్చని అన్నారు. రాష్ట్రం లోనే ప్రప్రథమంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని, అప్పన్నపేట, కాల్వ శ్రీరాంపూర్, నంది మేడారం సహకార సంఘాల ద్వారా రూ.3కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టులకు నాబార్డు, కెడిసిసి బ్యాంక్ రుణం మంజూరుకు ముందుకు రావడం గర్వనీయమని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలు, సహకార సంఘాల ద్వారా విద్యుత్ ఉత్పాదన చేసి ఆదాయ వనరులను పెంపొందించడానికి ఈ సోలార్ ప్రాజెక్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు ద్వారా 7300కోట్ల లావాదేవీలు జరుగుతున్నా యని, ఇది మామూలు విషయం కాదని అన్నారు. కరీంనగర్ జిల్లా బ్యాంకు వరుసగా 8 సార్లు బెస్ట్ ఫర్మాన్స్ అవార్డులు రావడం కొండూరి రవీందర్ రావు, జిల్లా బ్యాంక్ సీఈఓ సత్యనారా యణరావులకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లా డుతూ, రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టులకు నాబార్డు నిధులు మంజూరు చేయడానికి ముందుకు వచ్చిందని, ఇందుకు కావాల్సిన స్థల సేకరణ జరిపి సంఘాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రూ.3కోట్లతో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్రాజెక్టును మంథని సహకార సంఘానికి కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా బ్యాంక్ అధ్యక్షుడు కొండూరి రవీందర్, సిఈఓ సత్యనారాయణలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ ప్రాజెక్టులను సంఘాలకు కేటాయించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రజాప్రభుత్వంలో రైతులకు 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500బోనస్ మ్యానిపెస్టోలో పెట్టిన విధంగా అమలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం చరిత్రలోనే ఈ రబీ సీజన్లో 4లక్షల క్వింటాళ్ళ ధాన్యం సంఘం ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ సురేష్, టిజిఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కెడిసిసి బ్యాంక్ ఎజిఎం లొకె రాజశేఖర్, మేనేజర్ ఉదయశ్రీ, డీఈ దిలీప్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పలువురు నాయకులు, కెడిసిసి బ్యాంక్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## గురుకుల పూర్వ విద్యార్థులకు ఉచిత వృత్తి శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పూర్వ విద్యార్థులకు ఉచిత వృత్తి శిక్షణ ఇవ్వడానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ ప్రణాళిక రుపొందించినట్లు జగిత్యాల జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయాధికారి మరియు మేడిపల్లి కళాశాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2017 నుంచి ఇప్పటి వరకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత విద్య అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థ ఉన్నతి ఫౌండే షన్ సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు ఈ నెల 30వ తేదీ లోపు పూర్వం వారు చదువుకున్న గురుకుల పాఠశాల / కళాశాల లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ ఆయా పాఠశాల/ కళాశాలలో 3 గంటల పాటు శిక్షణ 30 రోజులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

దుగ్గొండి, మే 26, ప్రభాతవార్త:

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో పదహారవ వార్షిక మహాసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసే విదంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి రుణాలు పొంది గ్రామాల్లో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులను పెట్టే విధంగా చేస్తామన్నారు. అనంతరం మహిళా సంఘాలకు 12 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట డైరెక్టర్లు దంజ్యానాయక్, రామారావు, అడిషనల్ డిఆర్డివో రేణుకదేవి, డిపిఎం అనిత, ఎంపిడివో డా.అరుంధతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపిఎం ఐబి వేణుగోపాల్, ఎపిఎం రాజ్‌కుమార్, సీబివో ఆడిటర్ వెంకట్, సమాఖ్య అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి రజిత, కోశాధికారి సావిత్రి, సీసీలు పద్మ, బాబు, సంధ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలి

నల్లబెల్లి, మే 26, ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నల్లబెల్లి మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు, వరంగల్ జిల్లా ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు మాదిగ పాల్గొన్నారు.ఈ సమావేశానికి పద్మశ్రీ అవార్డు స్వీకరించి,ఈనెల 31న ఢిల్లీ నుండి నేరుగా వరంగల్‌కు రాబోతున్న ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగకి భారీ ఎత్తున స్వాగతం పలకడం,ఆరోజే వరంగల్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సును జయప్రదం చేయడానికి జరగాల్సిన ప్రచారం,జనసమీకరణ,మండల నాయకుల పని విభజనపై సమీక్షించారు.ఈ సమావేశంలో ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ప్రణయ్ దీప్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, మండల సీనియర్ నాయకులు బొట్ల ప్రతాప్, కెర్నెల్, మండల అధ్యక్షులు అనిల్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బట్టు సాంబయ్య,శ్రీనివాస్‌లతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకునికి సన్మానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతిరెడ్డిని రెడ్డి సంఘ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండలములోని పొత్తూరు గ్రామానికి చెందిన రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తిరుపతి రెడ్డిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు భూంపెల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బి టి ఆర్ ఫౌండేషన్ అనతి కాలములోనే ప్రజల మన్ననలను పొందినట్లు సూచించారు. దాదాపు ఇప్పటి వరకు 500 పైగా నిరుపేద పెండ్లి జంటలకు టేకు మంచాలు అందించిన ఘనత తిరుపతి రెడ్డి కి దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చెరుకు



చిన్నమల్లారెడ్డి, వూట్కూరి కృష్ణారెడ్డి,సాంబశివరెడ్డి, ఊట్కూరి రామచంద్రారెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దోర్నాల గంగారెడ్డి, భూంపెల్లి సత్యనారాయణ రెడ్డి, వడియాల శ్రీనివాస్ రెడ్డి, రాజు, భూంపెల్లి చిన్న రాజా రెడ్డి, రొండ్ల మల్లారెడ్డి, రొండ్ల కరుణాకర్ రెడ్డి, భూంపెల్లి శశిధర్ రెడ్డి, భూంపెల్లి రాజశేఖర్ రెడ్డి, వడియాల వెంకటరెడ్డి ఉన్నారు.

## వెంకటాద్రి చెరువును పునరుద్ధరించాలని కలెక్టర్ కు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలో పురాతన స్థల చరిత్ర గల రామాలయం సమీపంలో ఉన్న వెంకటాద్రి చెరువు పునరుద్ధరించాలని కోరుతూ గ్రామ ప్రధాన పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ సోమవారము జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సవికృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. 700 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన వెంకటాద్రి చెరువు నుండి ఆ కాలంలో ఆలయంలోని శ్రీరామునికి నిత్యభిషేకానికై ప్రత్యేకంగా భక్తుడు నిర్మించిన చెరువు నుండి నీరు తీసుకువచ్చేవారని వినతిపత్రంలో వివరించారు. ప్రస్తుతం చెరువు వెనుక భాగంలో ఉన్న ఇండ్ల నుండి వచ్చే మురికి కాలువ చెరువులో కలిసి నీరు కలిసి మవుతున్నాయని, మురికి కాలువ నీరు అందులోకి వెళ్ళకుండా, ప్రత్యేకమైన మురికి కాలువ వ్యవస్థ



నిర్మించి చెరువును పునరుద్ధరించి తిరిగి పూర్వవైభం తీసుకురావాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు గ్రామ పురోహితులు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని స్థానిక సంస్థల ఎన్నికల పిసిసి పరిశీలకులు చైతన్య కృష్ణ రెడ్డి,ఫక్రుద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో సోమవారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నామినేషన్ స్వీకరణ కార్యక్రమములో పాల్గొన్నారు మొదటగా అన్ని గ్రామాల నుంచి గ్రామ శాఖ అధ్యక్షుల కోసం నామినేషన్ స్వీకరించారు . అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి బాటలో ప్రయాణించే విధంగా చర్యలు చేపట్టుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల



శాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని కలెక్టర్ కు వినతి

బీబీనగర్, మే 26 ప్రభావతం వార్త:

మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన చెరుకు భాస్కర్ గౌడ్ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కొండమడుగు పరిధిలోగల చత్రఖాని గూడెంలో గల ప్రభుత్వ భూమి( చిలకమ్మ బోడు) గతంలో ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి హద్దురాలు ఏర్పాటు చేశారు. కొంతమంది కబ్జాదారులు ప్రభుత్వ భూమిని కబ్జాలకు పాల్పడుతున్నారని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గత సంవత్సరం హెల్త్ సబ్ సెంటర్ కు నిధులు మంజూరు అయ్యాయని, భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలా సేకరణకు వెళ్లిన ఏ. ఈ ని కబ్జాదారులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు ప్రత్యేక అధికారి తెలియజేసినప్పటికీని తమకేమీ తెలియదు అన్నట్టు పట్టించుకోవడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో సర్పంచులు తమకు ఇక్కడ ఇంటి స్థలాలు కేటాయించారని కబ్జాదారులు నకిలీ పత్రాలు చూపిస్తూ వందల గజాల భూమిని కబ్జాకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలని, విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజా అవసరాల కొరకు ప్రభుత్వ హెల్త్ సబ్ సెంటర్ నిర్మించేందుకు స్థలానికి కేటాయించాలని కోరారు.



## కాలుష్య పరిశ్రమను మూసివేయాలని కలెక్టర్ కు వినతి

బీబీనగర్, మే 26 ప్రభాతవార్త:



మండలంలోని మహాదేవపురం గ్రామ పరిధిలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో గల మిస్సర్స్ ఈకో నేచురల్ కెమికల్ పరిశ్రమ విచ్చలవిడిగా కాలుష్యం వదలడంతో గ్రామానికి చెందిన ప్రజలతోపాటు, ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు రోగాల బారిన పడుతున్నారని, పరిశ్రమను తక్షణమే మూసివేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి తో పాటు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి ఆలయానికి అతి సమీపంలో ఏర్పాటుచేసిన ఈకో నేచురల్ పరిశ్రమ యాజమాన్యం ప్రతిరోజు విచ్చలవిడిగా తమ ఇష్టారాజ్యంగా కాలుష్యాన్ని వదలడంతో మహాదేవపురం గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాలుష్య బారిన పడి అనారోగ్యాలకు గురవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిత్యం ఆలయానికి వచ్చే భక్తులు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమను తక్షణమే మూసివేయాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో దండెం ప్రభాకర్, దండెం రాములు ఎలిమినేటి స్వామి రెడ్డి, బాదిని ఆంజనేయులు, మూల స్వామి గౌడ్, చెవుల పద్మా రెడ్డి, చెవుల నరేందర్ రెడ్డి, చెవుల కర్ణాకర్ రెడ్డి, మునిగళ్ళ జంగయ్య ఉన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి సరికాదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడి సరికాదని మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పైకి దాడికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను అడ్డుకోకుండా, అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకుల పై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం అని అన్నారు.గత10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కరోజైనా సీఎం కేసీఆర్ ఫోటో పెట్టారా అని ప్రశ్నించారు.కేసీఆర్ ఫోటో పెట్టాలని నాడు బిఆర్ఎస్ నాయకులు ఏమన్నా దాడులు చేశారా అని అన్నారు.ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వారి కార్యాలయంలో అధికార పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రుల ఫోటోలు పెట్టాలని నిబంధన ఎక్కడుందని ప్రశ్నించారు.ఇప్పటికి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పాలనా మీద దృష్టి పెట్టాలని కోరారు.కాంగ్రెస్ నాయకులు ఇటువంటి చిల్లర పనులు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల పై లాఠీ చార్జ్ హేయమైన చర్య

**.కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారు...కరీంనగర్**

**మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్..**

.సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారని,సిరిసిల్లలో ఉన్న కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ఎమ్మెల్యే కార్యాలయం కాదని,అది కేవలం ఎమ్మెల్యే కోసం నిర్మించుకున్న గృహమేనని అన్నారు. శాసనసభ్యులు నిర్మించుకున్న ఇంటిలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఎలా పెడతారని ప్రశ్నించారు.టిఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

## సమాచార కమిషనర్ ను కలిసిన గడ్డం నర్సయ్య

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



ఇటీవల తెంగాణ సమాచార కమీషనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు పి.వి. శ్రీనివాస్ ను సోమవారం హైదరాబాద్ లోని కార్యాలయములో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య కలిశారు. వేములవాడ దేవస్థానం ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలిపారు

## ఆయిల్ ఫామ్ సాగుపై ప్రచార వాహనాలు ప్రారంభం

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

జిల్లాలో సుమారు 3000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడమే లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఊరూరా ప్రచారం



చేసేందుకు వాహనాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలన్నారు.మూడేళ్ల పాటు కష్టపడితే 30 సంవత్సరాల పాటు రైతులకు నికర ఆదాయం వస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున ఈ సాగుకు సబ్సిడీ కూడా ఉందని తెలిపారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై జిల్లాలో నెలరోజుల పాటు విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు,ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ నిర్వాహకుడు ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.

## బ్లూబెల్స్ లో ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

కరీంనగర్ హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో గత నెల 24న




ప్రారంభమైన వేసవి శిక్షణ తరగతులలో భాగంగా కరాటే ,అబాకస్ ,హ్యాండ్ రైటింగ్ డాన్స్ ,భగవద్గీత శ్లోకాలు, ట్రెడిషనల్ గేమ్స్ నిర్వహించారు.ఈ శిబిరంలో 120 మంది పిల్లలు పాల్గొనడం జరిగింది. శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా బ్లూబెల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జంగ సునీత మనోహర్ రెడ్డి పిల్లలకు సర్టిఫికెట్ ప్రధానం చేసి అభినందించారు .ఈ వేసవి శిబిరంతో పిల్లలు మొబైల్ ,టీవీకి అంకితం కాకుండా వారి సమయాన్ని మేధాశక్తిని పెంపొందించడానికి ఉపయోగించడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన....

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):

కరీంనగర్ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో!! తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని గ్రామ పంచాయతీ ఆవరణలో .. ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. దావు సంపత్ రెడ్డి, మాచర్ల అంజయ్య హాజరయ్ మాట్లాడారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 200 మంది పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే అవసరమైన వారిని ఆసుపత్రికి రావాలని కోరారు.!! హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో!! నాయకులు సంగుపట్ల మల్లేశం, మాచర్ల అనిల్, మాచర్ల శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది అజయ్, ప్రశాంత్,



## యువతకు క్రీడా పరికరాలను అందజేత..

మానకొండూర్, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామంలో గ్రామ యువతకు ప్రోత్సాహంగా గ్రామానికి చెందిన మాజీ మండల మార్కెట్ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ నేత పడాల సతీష్ గౌడ్ సోమవారం క్రికెట్ కిట్టును



యువతకు అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలో దృష్టి సాధించాలని ఉద్దేశంతో గ్రామ యువ క్రీడాకారులకు తమవంతుగా క్రికెట్ బ్యాట్, పరికరాలను అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని యువతకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహంగా క్రికెట్ కిట్టు పరికరాలను అందజేసిన పడాల సతీష్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గోవర్ధన్, గ్రామ క్రీడాకారులు పాల్గొన్నారు

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి..

### వెల్ది హెచ్ ఎం, శ్రీనివాస్

మానకొండూర్, (ప్రభాతవార్త):

తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, విద్యార్థులకు మంచి విద్య ను ప్రభుత్వం అందజేస్తుందని వెల్ది ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం రాపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హై



స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దాటిన తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, షూస్, స్కూల్ యూనిఫామ్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివిన వారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపించి ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి విద్యా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం హరికృష్ణ, తిరుపతి రెడ్డి, అంగన్వాడి టీచర్లు పద్మజ, పద్మజ, సీఏ వనిత, ఉపాధ్యాయులు గోవర్ధన్, వనిత, వీణ, వెంకటేశ్వర్లు, యూనిస్ పాషా, ప్రసూన, పురుషోత్తం, పూజ, తల్లిదండ్రులు మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ శంఖుస్థాపనకు హాజరైన కొమ్మిడి

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ గృహల నిర్మాణానికి శంకుస్థాపనకు వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మండల సీనియర్ కాంగ్రెస్ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి హాజరై శంఖుస్థాపన చేశారు.

## బోర్ సాంక్షన్ కు కృషి చేసిన కొమ్మిడి

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండలం నర్సింగాపూర్ గౌడ కులస్తులు బోర్ కావాలని



కొమ్మిడి రాకేష్ రెడ్డి కి చెప్పగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో మాట్లాడి బోర్ శాంక్షన్ చేపించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్, కొమ్మిడి రాకేష్ రెడ్డి లకు సీనియర్ నాయకులకు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకు గౌడ కులస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా బీరప్ప బోనాల పండుగ

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండల కేంద్రంలో మంగళవారం బీరప్ప బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గొల్ల, కురుమల మహిళలు డప్పు, చప్పుళ్ళ మధ్య బోనాలను నెత్తిన ఎత్తుకొని బయలు దేరగా డప్పు



వాయిద్యాకారుల నృత్యాల మధ్య గ్రామ శివారులో గల భీరన్న దేవన్న దేవాలయానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ నీల మొండయ్య, వైస్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ తో పాటు కమిటీ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు

-- హాజరైన గుడి దాతలు...

వీణవంక మండల కేంద్రంలో భీరన్న ఉత్సవాల సందర్భంగా గుడి భూదాతలైన పాడి సాయినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరైనారు.

## కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

జమ్మికుంట టౌన్, (ప్రభాత వార్త):

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)ను జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం సందర్శించారు. అనంతరం రైతులకు, పశువులకు, వ్యవసాయానికి ఉపయోగపడే విత్తనాలు, ఎరువులను, కోళ్ల ఫారములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భీమా పథకాలు, అన్ని రకాల సౌకర్యాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త కే. వెంకటేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యువత భవితకు ప్రభుత్వ పథకాలతో ధీమా...!!

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్రీడా మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, బెట్టింగులు, డ్రగ్స్ కు అలవాటుపడి యువకులు భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని కోరారు. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు యువత భవితకు ధీమా కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని,అందుకే యువజన కాంగ్రెస్ తరఫున క్రీడలను ప్రోత్సహిస్తున్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువకుల్లో మార్పు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో యువకుల్లో మార్పును ఆశిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్మమెంట్ నిర్వహించడం ముదావహమన్నారు. మాదర ద్రవ్యాలకు దూరంగా ఉంటూ యువత దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీఎల్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెటర్లు వెలికిలోకి వచ్చి ప్రతిభను చాటుకుంటున్నారని, వైభవ్ సూర్యవంశీ,యశస్వి జైస్వాల్ ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వాసు, తాళ్లపల్లి శ్రీకాంత్, తుర్తి అరవింద్, ఎల్కపల్లి సిద్దార్థ్, ముక్కెర సతీష్ కుమార్, మహేశ్ చంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ 32 జట్లు పాల్గొంటుండగా, ప్రారంభ పోటీ తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి, మానకొండూర్ మండలం వన్నారం గ్రామ జట్ల మధ్య జరిగింది.



# కరీంనగర్ వార్త

# మానకొండూర్ లో బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ..

**మానకొండూర్, ప్రభాతవార్త:**
పెహల్గామ్ దాడికి ప్రతి చర్యగా ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన వీర జవాన్ల విజయోత్సవానికి హర్షిస్తూ మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మనం సైతం దేశం కోసం భారత భద్రత బలగాల వెంటే మనం తిరంగా యాత్ర ర్యాలీని చేపట్టారు. మానకొండూరులోని పల్లెమీద చౌరస్తా నుండి తూర్పు దర్వాజా చౌరస్తా ద్వారా చెరువు కట్ట వరకు జాతీయ జెండాలతో,దేశ సైనికుల మద్దతుగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాకిస్తాన్ ముష్కరులను గడగడలాడించి పెహల్గాం దాడిని విజయవంతంగా తిప్పి కొట్టారని కొనియాడారు. త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూరిలో పాల్గొని భారత ఖ్యాతిని పెంపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, ఇల్లంతకుంట బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ నాయకులు కత్తి ప్రభాకర్ గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్, శీలం కుమార్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మీసా రమణయ్య, గాడిచర్ల భూమయ్య, మాచర్ల కోటేశ్వర్, నందగిరి బలరాం, బుర్ర సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి క్రాంతి,లక్కర్స్ శ్రీనివాస్, వీరగోని రాజు, రావుల తిరుపతి, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, మంద శ్రీనివాస్, పిట్టల నరేష్, నగునూరి ప్రవీణ్, బండారి హరీష్, భావన ఋషి, గుండేటి లక్ష్మీ మ్మనారాయణ, తుమ్మనపల్లి కమలాకర్ రావు, మీసా రాజేష్, గడ్డి శివ, బిట్టు, తదితరులు పాల్గొన్నారు




# మాజీ ఎమ్మెల్యే రసమయి పరిపక్వత లేకుండా తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**శంకరపట్నం, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాజకీయ పరిపక్వత లేకుండా అవివేకంతో తప్పుడు ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ పైన చేస్తున్నాడని మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీనివాసగౌడ్ మాట్లాడారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రామాలలో మీరు వేసిన సీసీ రోడ్లమీద బహిరంగ విచారణకు రావాలని గ్రామాలలో సిసి రోడ్లు కంకర ఇసుక తేలి ఉన్నాయని నాణ్యత లేకుండా పనులు చేసి కోట్లాది రూపాయలు దండుకున్న చరిత్ర మీది అని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మతిభ్రమించి, కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో టిఆర్ఎస్, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అనఅర్హులకు ఆసరా పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలను ఆ నాయకులు డబ్బులు దండుకొని, సంక్షేమ పథకాలను అందజేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా అధికారులే లబ్ధిదారుల ఎంపికను తమకు తెలియకుండానే అర్హుల జాబితా తయారుచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన, ప్రతి సంక్షేమ పథకాన్ని అందజేయడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుందని ఇప్పటికైనా తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వము, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గము, దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా మహిళలకు రవాణా కోసం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ప్రయాణం, రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, అర్హులైన ప్రతి ఒక్కరికి తెలుపు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దేశంలో ఎక్కడలేని విధంగా తెలుపు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం పాలనను చూసి, పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలు, కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 15 నెలల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రజలకు అందించి ప్రజాధరణ పొందుతుంటే, మతిభ్రమించి తప్పుడు ఆరోపణలు బిఆర్ఎస్ నేతలు, చేస్తున్నారని ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన సవాల్ సిద్ధమేనని, దమ్ము ధైర్యం రసమయి బాలకిషన్ కు ఉంటే మానకొండూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరి వద్ద డబ్బులు తీసుకొని సంక్షేమ పథకాలు అందిస్తున్నారో నిరూపించాలని ,శ్రీనివాస్ గౌడ్ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు మచ్చ గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, మాజీ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు మొ లంగూరి సదానందం, రాజ కొమురయ్య, ఇస్సా ముద్దీన్, తిరుపతి గౌడ్, రాజిరెడ్డి, ప్రవీణ్ గౌడ్, తో పాటు పాల్గొన్నారు



# బెల్ట్ దుకాణాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి.

### రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
కరీంనగర్ , కొత్తపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపుల నిర్వాహకులకు రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రూరల్ ఏసిపి శుభం నాగార్లే ఆదేశాల మేరకు సోమవారం రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి బెల్ట్ షాపు నిర్వాహకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, బెల్ట్ షాపులు 24 గంటలూ తెరిచి ఉండటం వల్ల గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్ముడవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల యువత జీవితాలు నాశనమవుతున్నాయని, అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. మద్యం సేవించి బైకులు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని, కొందరు యువకులు మద్యం తోపాటు గంజాయికి కూడా బానిసలై తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.మద్యం సేవించి రోడ్డుపై వెళ్లే వారిని ఇబ్బంది పెట్టడం, ఇంట్లో భార్యాపిల్లలతో గొడవపడటం వల్ల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై నేరాలు పెరుగుతున్నాయని సీఐ వివరించారు. తల్లిదండ్రుల గొడవలు చూసి పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని, వారి భవిష్యత్తు నాశనమవుతోందని హెచ్చరించారు. యువకులు ఎలాంటి కేసుల్లో చిక్కుకున్నా భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉద్యోగాలకు వెళ్ళడానికి పాస్‌పోర్ట్ కూడా రావని, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని, ముఖ్యంగా సెల్ ఫోన్లు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. యువత బాగా చదువుకొని కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపాలని కోరారు. గ్రామాలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే బెల్ట్ షాపులు ఉండకూడదని, దీనికి ప్రజలందరూ ఐకమత్యంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఇకపై ఎవరైనా బెల్ట్ షాపులు నడిపినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని సీఐ నిరంజన్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి ప్రజల, సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది బెల్ట్ షాపు నిర్వాహకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్ ఐ సాంబమూర్తి, కరీంనగర్ రూరల్ ఎస్ ఐ పి. లక్ష్మ రెడ్డి పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు...

### -- వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట మండల రైతులకు జీలుగ విత్తనాలను అందుబాటులో



ఉంచడం జరిగిందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. మండలానికి 95 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు (పచ్చి రొట్టె ఎరువు) 3 కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని 1. తనుగుల ప్రాథమిక సహకార సంఘం, 2. కొత్తపల్లి అగ్రోస్ రైతు సేవా కేంద్రం 3. డీసీఎంఎస్ అబాది జమ్మికుంట ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. జీలుగ విత్తనం అవసరం ఉన్న రైతులు వారి ఒక్క భూమి పట్టాపాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ కాపీ లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఒక్క జీలుగా బస్తా 30 కిలోల విత్తనం ఉంటుందని, 3 ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. ఒక బస్తా 50 రాయతీ పై రూ. 2138 కి అందుబాటులో ఉందనీ తెలిపారు. రానున్న 3 రోజులలో అదనంగా 100 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను అందివదం జరుగుతుందని రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సోమవారం ఆబాది జమ్మికుంట డీసీఎంఎస్ కేంద్రం నుంచి రైతులకు జీలుగ బస్తాలను జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు లొకేషన్ రావడంలేదు

బచ్చన్నపేట, మే 26 ప్రభాతవార్త : సాల్వాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లొకేషన్ రావడంలేదని లబ్దిదారులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సాల్వాపూర్ గ్రామం బచన్నపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైంది. ఇందులో భాగంగా తమ గ్రామానికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరైనవని, ఇందులో కొందరు లబ్దిదారులు బెస్మిట్ లెవల్ వరకు కట్టుకున్నారు. ఇప్పుడు వారికీ లొకేషన్ రావడం లేదని, బేస్మిట్ కట్టి రెండునెలలు గడుస్తున్నందున చాలా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. లొకేషన్ రానందున మిగతాపని జరగడం లేదని, వర్షాకాలం వచ్చినందున ఇల్లులేక ఇబ్బంది పడుతున్నామన్నారు, ఇప్పటికైనా అధికారులు మా ఇంటికి సంబంధించిన లొకేషన్ సమస్యను పరిష్కరించాలని లబ్దిదారులు కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో బ్దిదారులు కొంతం జయంతి, తిగుళ్ళ అంజలి, సబున్ అనిత, కీసరి కమలమ్మ, బత్తిని నవనీత, మద్దిరం లక్ష్మీ, మంజ కవిత తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం హుండీ ఆదాయం రూ.66వేలు

నర్మెట, మే 26 ప్రభాతవార్త: నర్మెట మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతిపురాతన శివాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోగా ఆలయకమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించారు. కాగా, సోమవారం హుండీ లెక్కింపు చేపట్టగా త్రైమాసిక ఆదాయం రూ.66వేలు వచ్చిందని ఆలయ చైర్మన్ గంగం నరసింహారెడ్డి తెలిపారు.

## జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో వినతి పత్రం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలో గల పాత అంబేద్కర్ వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ సజ్జు, యూత్ కాంగ్రెస్



జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ లు మాట్లాడుతూ జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్ లో కొత్తపల్లి నుండి జమ్మికుంటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మాణం ప్రారంభించాలని, కరీంనగర్ నుండి తిరుపతికి వారానికి ఒకసారి నడిచే ఎక్స్ ప్రెస్ రైలును రోజు నడిపించాలని, అదే విధంగా పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లను దక్షిణ్ అప్ అండ్ డౌన్, దానాపూర్, నవజీవన్, గ్రాండ్ ట్రంక్ లాంటి ఇతర రైళ్లను జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్ లో ఆపవలసిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేశారు. జమ్మికుంట, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి గానీ, ఈ ప్రాంతం అభివృద్ధి గానీ ఎంపిగా గెలిచినప్పటి నుండి నేడు కేంద్ర సహాయక మంత్రిగా ఉన్నప్పటికి హుజురాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి, బ్రెకు సున్నమేసి ఇది ఆవు అనిపించేలా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు ఇకనైనా హుజురాబాద్ నియోజకవర్గాన్ని పట్టించుకోని కేంద్రం నుండి రావలసిన నిధులు అన్నింటిని తీసుకొచ్చి జమ్మికుంట, హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, యూత్ నాయకులు పాతకాల ప్రవీణ్, పచ్చిమట్ల భాను, ఏరెడ్డి సతీష్, రాగల్ల శివ, బండి పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

ప్రభాత వార్త,సుబేదారి: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని (టి డబ్ల్యూ జె ఎఫ్)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి వి రాజు అన్నారు.సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ హనుమకొండ జిల్లా సభ్యులు ప్రస్తుత పాలక వర్గం పదవీకాలం కాల పరిమితి పూర్తి అయి 2 సంవత్సరాల, 3 నెలల కాలం గడిచినదని వెంటనే ఎన్నికలను నిర్వహించాలని కోరారు.బైలా ప్రకారం ప్రస్తుత ప్రెస్ క్లబ్ కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకొనుటకు షెడ్యూల్ విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ కు వినతి పత్రాన్ని అందించారు.

# హుజూరాబాద వార్త



## అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

రఘునాథపల్లి, మే 26 ప్రభాతవార్త: రఘునాథపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వాస్తవంగా విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని



సిపిఐపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, సిపిఐ పార్టీ మండలకార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట సిపిఐ పార్టీ మండలకార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటా యించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి ఎంపీడీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో కంచనపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి 8 ఏళ్ళు గడిచిన ఇప్పటివరకు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో గత ప్రభుత్వం విఫలమైందని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐపార్టీ ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు పంచడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐపార్టీ మండలసహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, సిపిఐ నాయకులు పసుల దానియేలు, నాల్లపల్లి దావీదు, గొంగళ్ల వెంకటయ్య, సుధాకర్, కవిత, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ లో బడిబాట

భీమదేవరపల్లి మే 26 ప్రభాతవార్త: మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో బడిబాట కార్యక్రమం ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వహించారు. సోమవారం రోజున బడిబాట కార్యక్రమానికి అధ్యక్షుడిగా బండారి మార్కండేయ ప్రారంభించగా కాంప్లెక్స్ హెచ్ఎం రవి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం పాఠ్యపుస్తకాలు నోట్బుక్స్ కంప్యూటర్తో ఆంగ్ల విద్యాబోధన అందించబడుతుందని అన్నారు.ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలు సత్తా చూపే పిడుగులని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్య ప్రభ కొమురయ్య శ్రీదేవి రాధిక తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## బిసి వాటా పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### -- బిసి ఆజాది ఫెడరేషన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: అసెంబ్లీలో ఆమోదం పొందిన 42 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, ఆ తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సగభాగానికి పైగా ఉన్న బిసి లు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పని చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బిసి లకు ఇచ్చిన హామీలైన స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా, ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టులు మెయింటెనెన్స్ కాంట్రాక్టుల్లో 42 శాతం వాటా, ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్, ఎంబిసి మంత్రిత్వ శాఖ, పరిపూర్ణమైన రియంబర్స్ మెంట్, తెలంగాణ ఫిషరీస్ బోర్డ్, మహాత్మ జ్యోతిబాపూలే బిసి సబ్ ప్లాన్, మండలానికి ఒక గురుకుల పాఠశాల, ప్రతి జిల్లాకు డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలో వృత్తి బజార్లు ఇస్తామని హామీ ఇచ్చారని, వెంటనే వాటిని అమలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా పెంచాలని, ఈ రాష్ట్రంలో కులగణన చేయాలని అనేక పోరాటాలు చేశామని బిసి ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అమరణ నిరాహార దీక్ష చేశారని, ఈ పోరాటాల ఫలితంగా అసెంబ్లీలో బిల్లులను తీర్మానం చేశారని, వెంటనే వాటిని అమలు చేయాలని అన్నారు. కోర్టు సీలింగ్ ను సాకుగా చూపుతు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అమలు చేసే అధికారం ఉన్న తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకురాలు బింకి రాణి, జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి మల్లేష్ గౌడ్, హుజురాబాద్ మండల ఉపాధ్యక్షుడు ముప్పుకోటి రజక తదితరులు పాల్గొన్నారు.



# బెదిరింపులకు గురి చేస్తే ఉత్పత్తి రాదు

## కార్మికులను బెదిరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి

ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో కార్మికులను బెదిరిస్తే బొగ్గు ఉత్పత్తి రాదని అధికారులు తెలుసుకోవాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 జికె 1వ గనిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో సర్ఫేస్ ఐరన్ బొగ్గు బంకర్ నిర్మాణం, ప్యాచ్ వెల్డింగ్, ఇతరత్రా ఉపరితల పనులను ఏరియా వర్క్ షాప్, ఉపరితల ఉద్యోగులతో చేయించుచున్నారని, కానీ ఈ మధ్యకాలంలో జికె 1వ గనిలో యాజమాన్యం అండర్ గ్రౌండ్ ఉద్యోగులను ఒత్తిడి చేసి సంస్థాగత అవసరాలు అంటూ సర్ఫేస్‌లోని పనులను చేయించుకుంటూ, అండర్ గ్రౌండ్ భత్యాన్ని యాజమాన్యం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. నేషనల్ కోల్ వేజు అగ్రిమెంట్ మార్గదర్శకాలతో రూపొందించబడిన నియమాలు, నిబంధనలలో నిర్వచించిన విధంగా అండర్ గ్రౌండ్ ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్‌ను చెల్లించాలని ఉందని ఆయన పేర్కొన్నారు. క్యాలెండర్ ఇయర్‌లో అండర్ గ్రౌండ్ మైన్‌లో కనిష్ఠంగా 190 రోజులు విధులను నిర్వహించిన ఉద్యోగులను అండర్ గ్రౌండ్ ఉద్యోగులుగా పరిగణించాలని ఉందని, కనుక ఈ విషయంలో యాజమాన్యం స్పందించి జికె 1వ ఇంక్లైన్‌లో సంస్థాగత అవసరాల నిమిత్తం సర్ఫేస్ పనులను చేస్తున్న అండర్ గ్రౌండ్ ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్‌ను చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జికె 1 ఇంక్లైన్‌లో కార్మికులను అధికారులు ఉత్పత్తి విషయంలో బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కంపెనీ నియమావళి ప్రకారం కార్మికులకు విధులు నిర్వహించే విధంగా అధికారులు మసులుకోవాలని, కార్మికులను బెదిరిస్తే ఉత్పత్తి రాదని, కార్మికుల కృషితోనే ఉత్పత్తి పెరుగుతుందనే విషయం అధికారులు తెలుసుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల వల్లే కంపెనీకి లాభాలు వస్తున్నాయని, అధికారులు బెదిరిస్తే ఉత్పత్తి రాదని ఆయన సూచించారు. కార్మికులను ఉత్పత్తి కోసం బెదిరింపు ధోరణిని అధికారులు మానుకోవాలని ఆయన సూచించారు. లేకుంటే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం గని మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేని రాజేష్, నందిని నరేష్, ఏగోళపు శంకరయ్య, నగేష్, కొప్పుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా విడుదల చేసిన బదిలీ సర్క్యులర్‌ను రద్దు చేయాలి

జిఎల్‌బికెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి యాజమాన్యం ఏకపక్షంగా విడుదల చేసిన బదిలీ సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఇఫ్టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికెఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 డివిజన్‌లోని యయూనియన్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. నూతన సర్క్యులర్‌లో ఉన్నటువంటి నిబంధనలు ఒక కార్మికుడు తనకున్న ఇబ్బందులతో యాజమాన్యానికి దరఖాస్తు చేసుకొని ఒక గని నుంచి మరో గని, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి దరఖాస్తు చేసుకుంటే కనీసం నాలుగు సంవత్సరాలు కంపెనీ సర్వీస్ ఉండాలనేటువంటి నిబంధన, అదే విధంగా కార్మికుల అండర్ స్టాండింగ్‌తో చేసుకుంటున్న మ్యూచువల్ ట్రాన్స్ ఫర్‌కు నాలుగు సంవత్సరాలు పెట్టిన నిబంధనలు తొలగించి, పాత విధానం, పాత సాంప్రదాయాన్ని కొనసాగించాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను సంప్రదించకుండా సర్క్యులర్ జారీ చేసి కార్మికుల మనోభావాలపై దెబ్బకొట్టే ప్రయత్నం సింగరేణి యాజమాన్యం చేయకూడదని, కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారంగా సింగరేణి యాజమాన్యం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో మాట్లాడి చర్చించి ఫైనల్ చేసి అధికారులకు విడుదల చేయాల్సిన అవసరం ఉందని, వెంటనే ఆలోచించి ఈ నూతన బదిలీ సర్క్యులర్‌ను రద్దు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బి.అశోక్, ఈ.నరేష్, ములకల లింగన్న, దుర్గం చంద్రన్న, దుర్గం పోచయ్య తదితరులున్నారు.

## ద్విచక్ర వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరి

రోడ్డు భద్రత పాటించండి...ప్రమాదాలను నివారించండి

పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్

పెద్దపల్లిలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై హెల్మెట్ పెట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డిసిపి కార్యాలయం నుంచి పెద్దపల్లి కమాన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు చాలా మంది హెల్మెట్ పెట్టుకోకపోవడంతోనే ప్రమాదాలు జరిగిన సమయంలో మరణిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డుపై వెళ్లే సమయంలో రోడ్డు భద్రత గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అత్యధిక వేగంతో వెళ్లవద్దని, అలాగే మద్యం తాగి వాహనాలు నడపకూడదని, ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలని, ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు. అలాగే మైనర్లకు ఎవరైనా వాహనాలు ఇస్తే ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె ఆర్ సి శేఖర్, ఈడి శ్రీనివాస్ రెడ్డి, జిఎంలు సతీష్, సురేష్, డిఎం వెంకట్రాజం, బిఎంలు మల్లెతుల శ్రీనివాస్ యాదవ్, మహేందర్, డివోలు కొట్టె భూమయ్య, గాజుల ప్రసాద్, బాల శివప్రసాద్, దూడం సతీష్ జాన్, సాగర్ రావు, గుజ్జుల రాజిరెడ్డి, గంగుల కుమార్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతన్నలు

### ధాన్యం కొనుగోళ్ల కోసం

### రోడ్డుపై ధర్నా, వంటావార్పు కార్యక్రమం

మల్హార్ రావు,మే 26, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం ఉదయం కాంటాలు ప్రారంభించకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న సొసైటీ సిబ్బంది మరియు సెంటర్ ఇన్చార్జిల తీరును నిరసిస్తూ ఆగ్రహానికి గురైన రైతన్నలు ఒక్కసారిగా రోడ్డు మీదికి వచ్చి నిరసన తెలిపారు.ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన జిల్లా ఉన్నత అధికారులైన డి సి ఓ, డి ఎం మాటలను లెక్కచేయకుండా సోమవారం కొనుగోలు నిలిపి వేశారని తీవ్రంగా ఆగ్రహించారు.తాడిచర్ల మల్లారం ప్రధాన రహదారిపై టెంట్ వేసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.దీంతో స్థానిక ఉపరితల బొగ్గు గనుల నుండి బొగ్గు రవాణా చేసే లారీలు, టిప్పర్లు దాదాపు 8 గంటల పాటు స్తంభించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రజా రవాణా వాహనాలైన బస్సులు మరియు ప్రైవేటు వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఉన్నత అధికారులు వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ధర్నా విరమించేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు.

పెద్దపల్లి వార్త

## కడపకు తరలిన టిడిపి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29న కడపలో నిర్వహించనున్న మహానాడు కు టిడిపి రామగుండం మాజీ ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి రామగుండం కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు కోటగిరి పావయ్య మాట్లాడారు. మహానాడుకు తరలివెళ్లిన వారిలో నాయకులు సంగెపు రాజు, ఎండి.వాజీద్, బరిగెల కళావతి, చిట్యాల అశ్విని, కోడిపల్లి రాజయ్య, సతీష్ తదితరులున్నారు.

## విలీనం జీవోను రద్దు చేయాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



లింగాపూర్ గ్రామాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేసి, గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని బిఆర్ఎస్ నాయకులు నిమ్మరాజుల రవి గ్రామస్తులతో కలిసి అదనపు కలెక్టర్ అరుణశ్రీకి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మరాజుల రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం 2018లో మున్సిపల్‌లో విలీనం చేసినప్పటికీ ప్రజల అభీష్టం మేరకు మళ్ళీ గ్రామ పంచాయతీగా కొనసాగించిందని, ఈ ప్రభుత్వం కూడా పునరాలోచించుకొని జీవోను రద్దు చేసి గ్రామపంచాయతీగా కొనసాగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ తిరుపతి, పిట్టల రాములు, పల్లికొండ శంకర్, కన్నం మోహన్, గుర్రం రాజలింగు, పల్లికొండ మల్లయ్య, ఆర్కుటి నంబయ్య, మేడి శంకర్, నిమ్మరాజుల రజిని, పల్లికొండ కవిత, గాజుల రమ, తనుగుల మంగ, పల్లికొండ మల్లమ్మ, వేముల విజయ, పల్లికొండ రాజమ్మ, ఎల్కాటూరి శ్రావణి, ఇరికిల్ల శ్రీలత, గుండు వనిత, పిట్టల కళావతి, పల్లె లక్ష్మి, ఆర్కుటి అంజలి, పులి శంకరమ్మ, కొక్కుల కనకలక్ష్మి తదితరులున్నారు.

## టైక్వాండో శిక్షణ శిబిరం పరిశీలన

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలోని జెడ్పి.హెచ్.ఎస్ ఆవరణలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైక్వాండో శిక్షణ శిబిరాన్ని కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి దాసరి రమేష్ పి ఈ టి, ఉపాధ్యాయులు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ క్రీడ ఆత్మరక్షణకు తోడ్పడడమే కాకుండా ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడుతుంది.కావున విద్యార్థులందరూ క్రమశిక్షణతో పాల్గొని సద్వినియోగం చేసుకోగలరు.ఈ సందర్భంగా శిక్షణ ఇస్తున్న నేవూరి సతీష్ ని ప్రశంసించడం జరిగింది.అలాగే పాల్గొంటున్న విద్యార్థులకు బిస్కెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్,వ్యాస కృష్ణ,రాజ్ శేఖర్,అంగన్వాడి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలుపుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి వీరమల్లయ్య రైతుకు చెందిన రెండు ఎడ్లు రెండు రోజుల క్రితం పిడుగు పడడంతో మృతి చెందాయి. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే ఫోన్ ద్వారా బాధిత రైతు దేశెట్టి వీర మల్లయ్యతో ఫోనులో మాట్లాడారు. బాధిత రైతుకు అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి పరిహారం అందజేయడానికి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అనుపమరావుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంఘటన స్థలానికి వెళ్లిన తాసిల్దార్ అనుపమ రావు నివేదికను తయారుచేసి పంపించారు. ఈ మేరకు రూ. 64 వేల రూపా యల పరిహారం మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధితుడు వీర మల్ల య్య ఇంటికి వెళ్లి పరిహారం చెక్కును అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో అనుపమ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పురుమల్ల మనోహర్, సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల భాస్కర్, వంగల శ్రీనివాస్, పానుగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పెండింగ్ బిల్లుల విడుదలపై ప్రభుత్వం అబద్ధపు ప్రచారం

## సర్పంచుల జె.ఏ.సి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం(సాగర్)

గంగాధర,ప్రభాతవార్త:

గంగాధర మండల కేంద్రంలో సోమవారం సర్పంచుల జె.ఏ.సి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం(సాగర్) విలేకరుల సమావేశం నిర్వహించాడు . ఈ సందర్భంగా తనూ మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ఈ రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు ప్రచ్చార చేస్తుందని అన్నారు. గ్రామ పంచాయితీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులను ఎంబి రికార్డ్ చేసి గ్రామ పంచాయతీ పండ్ ఎస్.ఎఫ్.సి.మరియు సాధారణ పండు ద్వారా మాత్రమే బిల్లులు తీసుకోవాల్సి ఉంటుంది కానీ ఎస్.డి.ఎఫ్.ద్వారా సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని అబద్ధపు ప్రచారాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.డి.ఎఫ్.ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్లు మాత్రమే వారు చేసిన పనులకు బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లాలో రెండు వేల ఎస్.డి.ఎఫ్ చెక్కులు పెండింగ్లో ఉంటే కేవలం తొమ్మిది చెక్కులు మాత్రమే విడుదల చేసిందని మిగిలిన చెక్కులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ త్వరలోనే చీఫ్ సెకరేటర్, పంచాయితీ రాజ్ కమిషనర్ ను సమాచార హక్కు చట్టం ద్వారా సర్పంచులకు రావల్సిన పెండింగ్ బిల్లులు మరియు చెల్లించిన బిల్లుల సమాచారాన్ని కోరుతామని అన్నారు. బిల్లుల విడుదల అబద్ధపు ప్రచారం వలన అప్పులవారు ఇంటికి వచ్చి బిల్లులు వచ్చాయి అప్పులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు దీంతో తీవ్ర మనోవేదనకు గురైన సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకునే విధంగా ఈ



ప్రభుత్వం ప్రేరేపిస్తుంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల జె.ఏ.సి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేచినేని నవీన్ రావువేముల దామోదర్,ఎండి నజీర్ హుస్సేన్, శ్రీమల్ల మెగరాజ్,జిల్లా నాయకులు మడ్డపెల్లి గంగాధర్, రామిడి సురేందర్, ముక్కెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, పంజాల అంజన్న, పొట్టాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్ పరిధిలోని పరశురాం నగర్కు చెందిన దొంతరాజు పక్షవాతంతో బాధ పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎన్ఆర్ఐ వ్యాళ్ల హరీష్ రెడ్డి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల రూపాయలను టీం సభ్యుల ద్వారా ఫౌండేషన్ ఇన్ఛార్జి సిగిరి రాము, ఫౌండేషన్ డివిజన్ ఇన్ఛార్జి గద్దం ప్రశాంత్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, ఫౌండేషన్ సభ్యులు ముత్యాల ప్రవీణ్, రావుల నరేష్, అనిల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ సురేష్, పోయిల రవి తదితరులున్నారు.

# క్రీడాకారులు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరచాలి

కాటారం, మే 26, ప్రభాతవార్త

క్రీడాకారులు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరచాలని కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. కాటారం ట్రైబల్ వెల్ఫేర్ లో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న అథ్లెటిక్ శిబిరం సోమవారం జిల్లా స్థాయి జూనియర్, సబ్ జూనియర్, అథ్లెటిక్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పులిహోర, వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# అంతర్జాతీయ పిస్టల్ షూటింగ్ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారి కుమార్తె

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన పిస్టల్ షూటింగ్ పోటీల్లో ఏసిపి సాదుల సారంగ పాణి కుమార్తె మేఘన రాణించి కాంస్య పతకం సాధించింది. సోమవారం రామగుండం కమిషనరేట్లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ను మేఘన మర్యాద పూర్వకంగా కలవగా, సిపి ఘనంగా సత్కరించారు. టిజిపిఎ హైదరాబాద్లో విధులు నిర్వహిస్తున్న ఏసిపి సారంగపాణి కుమార్తె గత కొన్ని సంవత్సరాలుగా పిస్టల్ షూటింగ్లో ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ 2023 జర్మనీలో జట్టు బంగారు పతకం, ఆసియా ఛాంపియన్ షిప్ 2023 దక్షిణ కొరియాలో జట్టు వెండి పతకం, ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ దక్షిణ కొరియా 2023లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు.3 జాతీయ ఛాంపియన్షిప్ పతకాలు, బహుళ తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్ షిప్ పతకాలు, జూనియర్ వ్యక్తిగత కాంస్య, జూనియర్ సివిలియన్ కాంస్య, సీనియర్ జట్టు వెండి, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కాంస్య పతకాలు సాధించింది. విలువిద్యలో జాతీయ స్థాయి పోటీల్లో తన సత్తా చాటింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు క్రీడల్లో ఉన్న ఆసక్తి గమనించి వారిని ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిపడంతోపాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని అన్నారు.

# చొప్పదండి వార్త



## ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యమును పట్టణంలోని సమ్మక్క సారలమ్మ దుర్గమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ మేరకు దుర్గమ్మ ఆలయానికి బోరు బావి కరెంటు మోటారు మంజూరు చేసి ప్రారంభించగా వారు ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ కొట్టేశోక్ సమ్మక్క సారక్క దుర్గమ్మ ఆలయ కమిటీ నాయకులు చీకట్ల లచ్చయ్య పలువురు కమిటీ సభ్యులు నలమంచి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామం లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు వస్తున్నారని ఈ సందర్భంగా వారు రైతులకు వ్యవసాయంపై పలు సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు బుధవారం ఉదయం 8.00 గంటలకు మండలంలోని జీలకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ఓదెల మండల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సాగులో సమస్యలు పరిష్కారం అలాగే నూతన వ్యవసాయ పద్ధతులు విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పిస్తారని వారు అన్నారు.

## ఎమ్మెల్యేకు సిఎంఓఎఐ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎమ్మెల్యేను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సింగరేణి అధికారుల సంఘం (సిఎంఓఎఐ) సభ్యులు సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వేతన బకాయిల్లో పిఆర్పి 2022-23 సంవత్సరపు బకాయిలు చెల్లించాలని, ఇతర ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్, ఐఐటి, ఐఐఎం ఫీజు రీఎంబర్స్మెంట్ సింగరేణి అధికారులకు కూడా వర్తింపజేసేలా కృషి చేయాలని ఈ వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ సింగరేణి బ్రాంచ్ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు..

## కొయ్యూరులో రైతుల ఆందోళన

మల్హర్ రావు, మే 26, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గ్రామంలో సోమవారం రైతులు మంథని కాటారం ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న కొనుగోలు చేయడం లేదంటూ మొలకెత్తిన ధాన్యాన్ని రోడ్డుపై పోసి బైఠాయించారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ధాన్యం మొలకలు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్న అధికారులు మాత్రం కొనుగోలు వేగవంతం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనలతో ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించాయి.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారని నిరసన

### మొలకెత్తిన ధాన్యంతో ఆందోళన

చందుర్తి మే 26 ప్రభాతవార్త:





ధాన్యం కొనుగోళ్ల లో ఐకెపి సిబ్బంది జాప్యం చేస్తున్నారని, దీంతో వర్షానికి ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, చందుర్తి మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ, రైతు సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో రైతులు తడిసిన,మొలకెత్తిన వరి ధాన్యం తో తాహాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన తెలిపారు, ఈ సందర్భంగా చిలుక పెంటయ్య మాట్లాడుతూ రెండు నెలలు గడిచిన ఇప్పటివరకు కొనుగోళ్లు వేగవంతం చేయటం లేదన్నారు, మహిళ రైతు మార్త లక్ష్మీ తడిసిన ధాన్యంతో ఆవేదన వ్యక్తం చేసింది, ధాన్యం కోసిన వెంటనే తన పొలం వద్దనే మ్యాచరు వచ్చిందని లక్ష్మీ వాపోయింది, ధాన్యాన్ని తూకం వేయాలని ఎన్నిసార్లు ఐకెపి అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని తెలిపారు, ఇప్పటికైన అధికారులు ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ ను కోరారు. ఈ సందర్భంగా ఐకెపి సిబ్బంది మాట్లాడుతూ కొంతమంది రాజకీయ నాయకులు కావాలనే తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఇప్పటివరకు చందుర్తి మండల కేంద్రంలో 31 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, 29 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని రైస్ మిల్లుకు తరలించడం జరిగిందన్నారు, రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేస్తామని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే మొసలి కన్నీరు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులు

### ఏఎంసి చైర్మన్ చిలుకల తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం రోజుపార్టీ ఉనికి కోసమే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టుకుంటు ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు మాట్లాడం సిగ్గు చేటని ఏఎంసి చైర్మెన్ చెలుకల తిరుపతి మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్ కు కౌంటర్ గా సోమవారం జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ..15 సంవత్సరాల అభివృద్ధి కేవలం 15 నెలలోనే.డబల్ బెడ్ రూంలు నిర్మించామని బీఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం హాస్యపదమని, రాష్ట్రంలో కాకుండా రుద్రంగిలో నిర్మించిన ఒక్క డబల్ బెడ్ చూపియ్యాలని డిమాండ్ చేసారు. అనునిత్యం ప్రజల ఉండే మా నాయకుడు ఆది శ్రీనివాస్ రుద్రంగి మండల కేంద్రానికి రూ. వంద కోట్ల నిధులు వెచ్చించడం మీరు అబద్ధం అంటురన్నారు. మీరు చర్చకు వస్తే రూ. వంద కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో అణా పైసతో సహ లెక్క చూపిస్తానని ఘాటుగా సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ వాళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారంటు అసత్య ప్రచారం చేస్తున్నరు, కాంగ్రెస్ పార్టీలో నిరుపేదలు లేరా అని ప్రశ్నించారు. ఇంక ఎవరైన నిరుపేదలకు ఇండ్లు రానట్టు మీ దృష్టికి వస్తే మాకు చెప్పాలని, పార్టీలకు అతీతంగా ఇండ్లు ఇచ్చేందుకు ఎంఎల్ఏ ఆది శ్రీనివాస సిద్ధంగా ఉన్నరన్నారు. 30 పడకల ఆసుపత్రి భవనం సంవత్సరం గడిచిన నిర్మాణం ఇంక పిల్లర్ల వద్దనే ఉందని మీరు విమర్శించడం సిగ్గు చేటని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు మాజీ ఎంఎల్ఏ రమేష్ బాబు 30 పడకల ఆసుపత్రికి 30 సార్లు కొబ్బరికాయలు కొట్టి ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదని ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీరు 15 సంవత్సరాల కాలంలో చెయ్యని అభివృద్ధి పనులు ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ 15 నెలలో చేసి చూపించాడని అన్నారు. రుద్రంగిలో ముగ్గురు మంత్రులు పర్యటిస్తే డబ్బులు వృధా అని అంటున్నారు. మాజీ ఎంఎల్ఏ ఒక్క సారైన రుద్రంగి మండల కేంద్రానికి ఒక్క మంత్రినైన తీసుకు వచ్చారా అని కౌంటర్ ఇచ్చారు. మంత్రులు ఉత్తగా రాలే పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేసారని గుర్తు చేసారు. రాష్ట్రంలో ఎక్కడో ఒక ఏటిసి సెంటర్ ఉంటే రెండో ఏటిసి సెంటర్ ను రుద్రంగి మండలానికి మంజూరు చేయించిన ఘనత ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ దని అన్నారు. వారం రోజులుగా విస్తారంగా వర్షాల వల్ల వడ్లతో రైతలకు ఇబ్బంది కలిగిందని, తడిచిన ధాన్యం సైతం దగ్గరుండి మిల్లులకు తరలిస్తున్నామని, దీనిని రాజకీయం చేస్తున్నారని అన్నారు. మీరు విమర్శలకు పోతే ప్రజలే మిమ్ముల్ని దూరం పెడుతారని, అభివృద్ధిపై శ్రద్ధ ఉంటే మాకు సూచనలు ఇయ్యాలని తెలిపారు. ఇకపై ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ అల్లూరి సంతోష్ రెడ్డి, ఆలయ కమిటి చైర్మెన్ కొమిరె శంకర్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగనర్సయ్య, గండి నారాయణ, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి, అంబటి శ్రీధర్, అల్లూరి లచ్చిరెడ్డి, సుర యాదయ్య, పుట్కపు మహిపాల్, సనుగుల గంగాదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణత పరిధి,సమయంలో ఇల్లు నిర్మించుకోవాలి

### నిమ్మపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు ముహూర్తం

ప్రభాతవార్త–కొనరావుపేట:

నిర్దేత పరిధి,సమయంలో ఇల్లు నిర్మించుకోవాలని,నిమ్మపల్లి లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోసి ముహూర్తం చేసిన ఎంపీడీవో శంకర్ రెడ్డి అన్నారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామంలో 51 మంది లబ్ధిదారులు ఉండగా అందులో ఒక లబ్ధిదారి మానుక లావణ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎన్నికాగా ముగ్గుపోసి నిర్మాణానికి ముహూర్తం చేశామని,లావణ్య తోపాటు గ్రామంలోని మిగతా లబ్ధిదారులు కూడా ప్రభుత్వం నిర్ణయించిన 4 వందల నుండి 6 వందల వరకు నిర్ణయించిన కొలతల ప్రకారం బేసుమేట్ ఒక నెలరోజుల్లో పూర్తి చేసి బిల్లు తీసుకోవాలి.ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణత పరిధి,సమయంలో పూర్తి ఇంటి నిర్మాణం చేసుకుంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వచ్చే పూర్తి డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు జీవిత కలను సహకారం చేస్తుందని,మంజురైన ఇందిరమ్మ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డి ముజాబోద్దీన్. ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా పార్టీ అధ్యక్షులు చేపూరి గంగాధర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ అజీమ్ పాషా, భాశెట్టి నాగరాజు,హౌసింగ్ ఎఈ సాయి ప్రసన్న,ఏపీఓ శ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్యాల మనోజ్ కుమార్,దర్ర రవి,కర్ర రాజేశం, పెంతల శ్రీనివాస్, అవుదుత శ్రీధర్, నాగండ్ల భూమేష్, నరేష్, మహేందర్, రాజశేఖర్,దేవయ్య, సురేష్ ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.



వేములవాడ వార్త

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

చందుర్తి మే 26 ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం దాడికి పాల్పడడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజు అన్నారు. సోమవారం ఆయ న మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణిం చారు, కాంగ్రెస్ నాయకులు పోలీసుల ఎదుటనే గుండాలగా మారి దాడికి పాల్పడడం ఏ విధంగా ఉందో ప్రజలే చూస్తున్నారన్నారు, రానున్న రోజుల్లో వీరికి ప్రజల గుణపాఠం చెప్తారన్నారు. బీఆర్ఎస్ నాయకులపై కూడా దాడి జరుగు తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ బీఆర్ఎస్ నాయకుల పైనే లాఠీ చార్జి చేయడం దారుణం అన్నారు, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మూల్యం చెల్లించక తప్పదు అన్నారు.

# తరగతుల ప్రవేశానికి దరఖాస్తులు

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య గురుకుల విద్యాలయంలో పద కొండవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి అని ప్రిన్సిపాల్ రామ్ సూరజ్ యాదవ్ అన్నారుబైపీసీ కామర్స్ స్ట్రీమ్ ఎంపీసీ సీఈసీ సిలబస్ చెప్పబడుతుంది. ఏకలవ్య గురుకుల పాఠశాల మరిమడ్ల దుమల గ్రామాలలోఆసక్తిగల అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 29 వరకు మీకు నచ్చిన కోర్సులకు తమ దరఖాస్తులను చేసుకోవాలని ప్రవేశానికి కౌన్సెలింగ్ 30న ఎల్లారెడ్డిపేటలో జరుగుతుంది అని ఆయన అన్నారు

# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

### - స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిక్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనానికి 6గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 50వేల పై చిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## 108 సిబ్బంది సేవలు వెలకట్ట లేనివి

జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్

ఘనంగా పైలట్స్ డే వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



108 సిబ్బంది సేవలు వెలకట్టలేని వని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ పైలట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని డిఎంఎచ్ఓ కార్యాలయంలో 108 జిల్లా మేనేజర్ రాము ఆధ్వర్యంలో పైలట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిధిగా జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పాల్గొని సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పైలట్స్ డే పురస్కరించుకొని వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, అత్యవసర పరిస్థితిలో క్షతగాత్రులకు ప్రాణదాతలు మీరే అని, 108 సేవలు వేల కట్టలేనివి అని కొనియాడారు. సిబ్బంది అంకిత భావంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండి క్షత గాత్రులకు సేవలు అందిస్తూ, గర్భిణీలకు డెలివరీ చేస్తూ ఆపత్కాలంలో ఆపద్బాంధవులుగా ఉండి ఆసుపత్రికి తరలించి సేవలు అందిస్తున్నారని అభినందించారు. ఎల్లవేళలా 108 సిబ్బందికి తోడ్పాటు అందించడానికి సిద్ధంగా ఉన్నామని, మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎచ్ఓ డా. శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. జైపాల్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. సమీయొద్దీన్, ఎన్ఎచ్ఎం జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్ మరియు, 108 పైలట్స్, ఈఎంటీస్, జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## లైసెన్స్ సర్వేయర్ శిక్షణా శిబిరాన్ని ప్రారంబించిన జిల్లా అదనపు కలెక్టర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



భూ భారతి ఆక్ట్ 2025 బాగంగా జగిత్యాల జిల్లలో లైసెన్స్ సర్వేయర్ ల కు జిల్లా లో మొదటి విడత గా 156 మంది అబ్యర్తులకు స్ కె న్ ర్ డిగ్రీ కళాశాల లో శిక్షణ శిబిరం సోమవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ సర్వే పనిని సక్రమంగా నేర్చుకొని చిత్తశుద్ధి తో రైతులకు సహాయపడాలని దీనివలన ఉపాది లబిస్తుందని తెలియజేసినారు.

## ప్రభుత్వ పాఠశాలలో బడి మానేసిన పిల్లలను చేర్పించండి

ఎంఈఓ నరేంద్రచారి

ఎలిగేడు, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎలిగేడు ఎంఈఓ నరేంద్ర చారి, కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్రావు అన్నారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి బడి మానేసిన బడి పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు ప్రైవేటు పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామని ప్రైవేటు పాఠశాలల మోజులో పడి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించకుండా ఉండద్దని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించేలా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,ఎస్ఎంసి చైర్మన్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సిఆర్పి లక్ష్మీనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రం అందజేత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ గట్రాజ్ పల్లె గ్రామంలో సర్వేనెంబర్ 439 లో గల ప్రభుత్వ భూములను ఆక్రమణలు జరుగుతున్నాయి అని ప్రభుత్వ భూమి ఆవరణలో ఉన్న భూములను చదును చేసి అన్యాక్రాంతం చేస్తున్నారు గ్రామంలో ఇతర ప్రభుత్వ భూములు సరిహద్దు పట్టాదారులు అక్రమాలకు గురిచేసి కబ్జా చేస్తున్నారని గట్రాజ్ పల్లె గ్రామస్తులు అందరూ సోమవారం రోజున గ్రామ ప్రభుత్వ భూములను కాపాడాలని మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి గట్రాజ్ పల్లె భూములను తప్పకుండా కపడతానని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడడం నా బాధ్యత అని అన్నారు సర్వేయర్ తో ప్రభుత్వ భూమి హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ కి లేఖ రాస్తాను అని తెలిపారు ప్రభుత్వ భూముల పర్యవేక్షణ నా బాధ్య తఅని అన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

టిడిపి రాష్ట్ర మాజీ నిమ్మకాయల ఏడుకొండలు


గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బక్కిని నర్సింహులుపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి రాష్ట్ర మాజీ నిమ్మకాయల ఏడుకొండలు హెచ్చరించారు. గోదావరిఖనిలోని టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. బక్కిని నర్సింహులుపై వచ్చిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండిరచారు. బక్కిని నర్సింహులు డబ్బులు ఎవరి వద్ద తీసుకున్నారో సాక్షాలతో బయట పెట్టాలని, లేదంటే రవీంద్ర చారి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చౌకబారు రాజకీయం చేయటం సరైన పద్ధతి కాదని, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి నాలుగు మూల స్తంభాల్లా ఈ పార్టీ నడిపిస్తున్నటువంటి నాయకులుపై ఇలాంటి దిగజారుడు ఆరోపణలో చేయటం సరైంది కాదని అన్నారు. మరోసారి ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం టిడిపి నాయకులు మహానాడుకు తరలివెళ్లారు. ఈ సమావేశంలో నాయకులు ముదిగంటి దామోదర్ రెడి, సల్ల రవీందర్, బెక్కం వీరేందర్, నరెడ్డి స్వరాజ్యం, పెగడపల్లి రాజనర్సు తదితరులున్నారు .

## మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకం కలిసిన మాజీ మంత్రి రాజేష్ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీమంత్రి, తెలంగాణరాష్ట్ర తొలి ఆర్థికసంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్, మాజీమంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని హైదరాబాద్ నందినగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ తో పాటు వర్క్ బోర్డ్ మాజీ చైర్మన్ మిర్ యూసఫ్ అలీ, కరీంనగర్ మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమ , బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నరేంద్ర కూడా కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. డల్లాస్, టెక్సాస్, యుఎస్ఏలో నిర్వహించనున్న వెండి జ్యూబిలీ వేడుకలపై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో తమ పాల్గొనదలచునట్లు వారు హామీఇచ్చారు. ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ ని నగరంలో ఉండి పార్టీ కార్యకలాపాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు సూచించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

రామగిరి, ప్రభాతవార్త:



మ్తండల పరిధిలోని ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం సమయంలో రామగిరి పోలీస్ సిబ్బంది సిద్ధపల్లి వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా రెండు టిప్పర్లు మట్టి లోడుతో రాగా తనిఖీ చేయగా మట్టికి సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో డ్రైవర్లను పోలీసులు విచారించారు. వాళ్ల యజమాని అయినటువంటి మహమ్మద్ జాఫర్ ఆదేశాల మేరకు మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని సరస్వతి పంప్ హౌస్ దగ్గర నుండి రాఘవపూర్ లోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నామని చెప్పడంతో లారీలను మరియు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని యజమాని జాఫర్ పై, ఇద్దరు డ్రైవర్ల పై కేసు నమోదు చేయడం జరిగిందని రామగిరి ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాము

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఎలిగేడుతహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులపై సమీక్ష సమావేశం

ప్రభాతవార్త, ఎలిగేడు:



పెద్దపెల్లి జిల్లాలోని ఎలిగేడు మండలాన్ని పైలట్ మండలంగా ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి వచ్చిన భూ సమస్యలను జూన్ రెండు లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల పై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు వచ్చిన భూ సమస్యలను నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టం ప్రకారం చిత్ర స్థాయిలో విచారించి భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ గంగయ్య ,తహసిల్దార్ యాకయ్య, డిటి కిరణ్ ల తో పాటు సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో సోమవారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో వెంకట్రావుపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకట శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి నేరేడుగొమ్మ.సాగర్ రావు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ..లబ్ధిదారులు ఎవరైతే మంజూరు పత్రాలు తీసుకున్నారో వారు 45 రోజులలో ఇంటి నిర్మాణ పనులు మొదలుపెట్టి తొందరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణము 400 చదరపు అడుగుల విస్తీర్ణం తగ్గకుండా 600 చదరపు అడుగుల విస్తీర్ణం మించకుండా ఆర్.సి.సి స్లాబుతో నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఈ రోజున గ్రామంలో 24 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మలెత్తుల్ల కొమరయ్య, మాజీ ఉపసర్పంచ్ జుట్టు శంకర్, పుట్ట గంగయ్య, పసుపునూటి భూమయ్య, కొమ్మ. మల్లేశం, కారోబార్ రేచవేని ఆంజనేయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం సాధించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త:
విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం సాధించడం చాలా అవసరమని వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని మరియు వారిలో క్రమశిక్షణ, జట్టు పని, నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలను పెంపొందిస్తుందని రాఘవ పట్నం మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన విద్యార్థులకు వాలీబాల్ నెట్, వాలీబాల్ లను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని ఏకాగ్రత వల్ల చదువులో సైతం రానిస్తారని అన్నారు. మండల ,జిల్లా స్థాయి క్రీడలలో రాణించి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని చెడు వ్యసనాలకు బానిసకావద్దని క్రీడలు, చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు వేసవి సెలవులతో పాటు ఖాళీ సమయాలలో క్రీడా పోటీలలో పాల్గొంటూ క్రీడలలో రాణించా లన్నారు. క్రీడలను క్రీడాకారులను ప్రోత్స హించడానికి ఎల్లప్పుడు ముందుం టామని అన్నారు. ఈ


కార్యక్రమంలో నాయకులు కాసారపు ప్రవీణ్ గౌడ్, డాక్టర్ తిరుపతి గౌడ్, మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా భగవాన్ యాదవ్

ఎండపల్లి, ప్రభాతవార్త:



బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ ఈ మేరకు రాష్ట్ర కార్య దర్శి జగిత్యాల జిల్లా ఇంచార్జీ ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంద ర్భంగా భగవాన్ యాదవ్ మాట్లా డుతూ తన నియమాకానికి సహక రించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేశం లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బీసీలను ఐక్యం చేస్తూ, బీసీలు రాజ్యాధికారం సాధించేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## టిఆర్ఎంఎస్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షురాలిగా బోయపోతుల వనిత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం (టి ఆర్ ఎం ఎస్) జగిత్యాల జిల్లా సోషల్ మీడియా అధ్యక్షు రాలుగా, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షు రాలిగా గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ (పిడి) గ్రామానికి చెందిన బోయపోతుల వనితను నియ మిస్తూ టిఆర్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోచమ్మల వెంకటేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు శీలం సరస్వతి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్థులలో ఐక్యత కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. నా పై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, మహిళా అధ్యక్షు రాళ్లకు వనిత కృత జ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి పాటు పడుతూ ఐక్యత కోసం కృషి చేస్తానని తెలిపారు. పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనావాసాల్లోకి పెంజర

**- భయంతో పరుగులు తీసిన కాలనీ వాసులు**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఆదివారం రాత్రి జనావాసాల్లోకి సుమారు ఎనిమిది అడుగుల పెంజర రావటంతో కాలనీవాసులు భయప్రాంతులకు గురయ్యారు. భయంతో పరుగులు తీశారు. మండల కేంద్రంలోని నల్లగుట్ట కాలనీవాసులు నిద్రిస్తుండగా పెద్దమ్మ గుడి వద్ద నుండి వడ్డెర కాలనీలోకి ఆదివారం రాత్రి పెంజర రావటం కుక్కలు మొరగటంతో వచ్చి చూడగా పెద్ద పెంజర కోళ్లను తింటుండటంతో వారు రాళ్ళతో కొట్టి చంపారు. కాలనీలో వీధి లైట్లు సరిగా వెలగటం లేదని గత వారం రోజులుగా చెపుతున్నా వీధి లైట్లు ఏర్పాటు చెయ్యటం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రాత్రుళ్ల విష సర్పాలతో కాలనీవాసులు ప్రమాద బారిన పడే అవకాశముందని గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని చెయ్యాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## రెవెన్యూ హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేసిన దుండగలపై చర్యలు తీసుకోవాలి

**తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన కాకర్లపల్లి దళితులు**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని రెవెన్యూ శివారులోని రెడ్డిచెరువు ప్రభుత్వ భూములు కబ్జాకు గురికావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి భూములను రెవెన్యూ అధికారులచే సర్వే చేయించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ మధ్యకాలంలో కొంతమంది కబ్జాదారులు హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేశారు. ఇట్టి విషయంపై కాకర్లపల్లి దళితులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు పాతిన హెచ్చరిక బోర్డులకే దిక్కు లేకుండా పోతే ప్రభుత్వ భూములకు ఎలా రక్షణ ఉంటుందన్నారు. తిరిగి మళ్లీ అట్టి భూములలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ధ్వంసం చేసిన దుండగలపై చర్యలు తీసుకోవాలని అలాగే కాకర్లపల్లి గ్రామంలోని స్మశాన వాటిక పక్కన కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని భూమి చుట్టూ హద్దులు వేసి అక్కడ కూడా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనవేన పద్మ కొమురయ్య, గ్రామస్తులు గుండారం శ్రీనివాస్, మంథని రామచందర్, బూడిద రవీందర్, మంథని అశోక్, బొసెల్లి గట్టయ్య, మంథని రాజశేఖర్, రాజమ్మ, లక్ష్మి, మోనిక, నిర్మల, ప్రేమ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:






ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్య వేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న జగిత్యాల డిఎస్పి

ధర్మపురి, ప్రభాతవార్త:
ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయాన్ని జగిత్యాల డి ఎస్పి రఘు చందర్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సం బంధిత అధికారులను ఆదేశిం చారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యం లోని ఆడిటోరి యంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల నుండి పిర్యా దులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరిం చారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేం ద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయా సలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమ స్యల పరిష్కారానికి ప్రాధా న్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచ కుండా పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చా యని, వాటిని వెంటనే సంబం ధిత అధికారులను పరిష్కరించే వి ధంగా తగు చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవే క్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కారుది

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:





టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్స రాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వుల పంపిణీ కళ్యాణ లక్ష్మి ౖ చెక్కుల పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటిస్తున్నామని అన్నారు నేడు చొప్పదండి పట్టణానికి 110 ఇందిరమ్మ ఇండ్లు మండలంలో 474 ఇందిరమ్మండ్లను మంజూరు చేశామని తెలిపారు మండలంలో మూడు వేల పైచిలుకు కొత్త రేషన్ కార్డులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు గత పది సంవత్సరాలలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదని రేషన్ కార్డు ప్రక్రియ నేడు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆరు ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఏ సంక్షేమ పథకం ఎక్కడ కూడా ఆగలేదని అన్నారు పెన్షన్లు కళ్యాణ లక్ష్మి ౖ ఇతర సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తున్నామని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల అర్హులు ఇంకా ఉంటే వారికి కూడా కేటాయిస్తామని తెలిపారు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిం చామని మహిళా సోదరులు సంతోషంగా బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని తెలిపారు నియోజకవర్గంలో 3,500 మంజూరు చేసామని తెలిపారు 200 యూనిట్లకు లోగా కరెంట్ బిల్లులు కూడా మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు ఫేక్ ప్రచారాలతో ముందుకు వస్తారని వారిని మీరంతా నిలదీయాలని కోరారు 200 ఉచిత యూనిట్ల కరెంటు వారు ఇచ్చారా అడగాలని అన్నారు ప్రజలకు సన్నబియ్యం ఇచ్చారని కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు దొడ్డు బియ్యం తీసుకున్న లబ్ధిదారులు తినలేక అమ్ముకున్న సంఘటనలు ఉన్నాయని నేడు సన్నబియ్యంతో మూడు పూటలా భోజనం చేస్తున్నారని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా మరోసారి కాంగ్రెస్ను ఆశీర్వదించాలని కోరారు ఇది ప్రజా ప్రభుత్వమని ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించాలని కోరారు మార్కెట్ కమిటీ నామినేటెడ్ పదవుల్లో గత పాలకులు, పైసలు ఆశించి పదవులు ఇచ్చారని చైర్మన్ కి ఒక రేటు వైస్ చైర్మన్ కోకోరేటు డైరెక్టర్లకు ఒక రేటు పెట్టుకొని పదవులు ఇచ్చారని వేదిక మీద ఉన్న తమ్ముడు కొత్తూరు మహేష్ కు ఒక పైసా ఆశించకుండా నామినేటెడ్ పదవిని ఇచ్చానని అన్నారు అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని సూచిం చారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులకు బదిలీలకు లక్షల లక్షలు అవినీతికి పాల్పడ్డారని అన్నారు నియోజకవర్గంలోని అన్ని నామినేటెడ్ పదవుల్లో ఏ ఒక్కరి వద్ద కూడా ఒక్క రూపాయి కూడా ఆశించలేదని అన్నారు ఎవరైనా కాంగ్రెస్ నాయకులు కానీ అధికారులు కానీ డబ్బులు అడిగితే నేరుగా సంప్రదించండి అని వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రత్యేక అధికారి ఎం శ్రీనివాస్ మండల తహసీల్దార్ పొనగంటి నవీన్ కుమార్ ఎంపీడీవో వేణుగోపాలరావు మండల ప్రత్యేక అధికారి వై తిరుపతిరావు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి గంగాధర్ పురపాలక సంఘం కమిషనర్ నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ఇందిరమ్మ ఏ ఈ సుప్రియ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ భూమి రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మాజీ కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ ఆర్నకొండ రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డినాయకులు పురం రాజేశం ముద్దం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గుర్రం రాజేందర్ రెడ్డి మావురం రాములు కునమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ రాపల్లి ఐలయ్య ఎరుకల శ్రీనివాస్ ముద్దసాని రంగన్న చీకటి కుమారస్వామి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు

**-మొత్తం 182 దరఖాస్తులు**

**- రాపోత్గల్ వాసి వైద్యానికి రూ. రెండు లక్షల**

**-సీఎంఆర్ఎఫ్ సాయం అందించిన కలెక్టర్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.మొత్తం 182 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 36, ఎస్డీసీకి 12, డీఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్కు తొమ్మిది చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 6, జిల్లా ఉపాధి కల్పన అధికారి, నీటి పారుదల శాఖ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారికి 4, వ్యవసాయ శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారి, ఏడీ టెక్స్టైల్స్, సబ్ రిజిస్టర్, ఏడీ ఎస్ఎల్‌పి కు రెండు చొప్పున తదితర శాఖలకు దరఖాస్తులు వచ్చాయి.వైద్యానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. సాయం అందించాలని శ్రీనివాస్ భార్య శంకరవ్వ కలెక్టర్ కు విన్నవించారు. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్పందించి, శ్రీనివాస్ వైద్యానికి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. వైద్యానికి సహాయం అందించిన కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో

# సజావుగా సేవలు అందాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు సుమారు 250 మంది ఔట్ పేషంట్ సేవలు అందుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ ఓపి సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య అధికారులకు సూచించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను రాయాలని,అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో వైద్యులు సకా లంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆటంకం లేకుండా మంచి వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మం థని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో

# నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి,ప్రభాతవార్త:



మరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని,ధాన్యం కొనుగోళ్లలో నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ హెచ్చరించారు.ధర్మపురి మండలంలోని జైన గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిం చాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న సందర్భంగా మరికొనుగోలు కేంద్రాల్లో అధికారులు, రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిం చారు. సెంటర్ ఇంచార్జ్ లు, సంబంధిత అధికారులు నిరక్ష ్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఎం జితేంద్ర ప్రసాద్, స్థానిక డిప్యూటీ తహసిల్దార్ సుమన్ తదితరులున్నారు.